1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
గురువారం | మార్చి 13, 2025 | www.navatelangana.com

అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఎంపీడీవో

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని గోరింకల పల్లి గ్రామంలో ఒకటవ అంగన్వాడి కేంద్రాన్ని ఎంపీడీవో చంద్రశేఖర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నారా... లేరా... అని పరిశీలించారు. కేంద్రంలో ఉన్న బియ్యం పప్పు, పాలు గుడ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి జయప్రకాశ్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ జయమ్మ, టి ఏ యాదగిరి తదితరులు ఉన్నారు.

పల్లె రవికుమార్ ను పరామర్శించిన చెరుకు లింగం గౌడ్

నవతెలంగాణ-మర్రిగూడ



రాష్ట్ర మాజీ తాడి కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ మంగళవారం తెలంగాణ భవన్ లో ప్రమాదవశాత్తు కింద పడిపోవడంతో తన కుడి కాలికి ఫ్యాక్చర్ అయింది. విషయం తెలుసుకున్న శివన్నగూడ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ బుధవారం హైదరాబాదులోని పల్లె కుమార్ ఇంటికి వెళ్లి అతని పరామర్శించడం జరిగింది.ఆయన వెంట అనంతల వెంకటేష్ గౌడ్ ఉన్నారు.

విద్యుత్ శాఖలో.. గందరగోళం



ఏండ్ల తరబడి ఒకే చోట ఉద్యోగాలు నిర్వర్తిస్తూ బినామీ కాంట్రాక్టులు చేపడుతూ తమ మాట వినని సిబ్బందిని, అధికారులను బదిలీ చేయిస్తూ గందరగోళం సృష్టిస్తున్నారు. మిర్యాలగూడ డివిజన్‌లోని విద్యుత్ శాఖలో కొందరు ఉద్యోగుల తీరు ఇష్టారాజ్యంగా మారింది. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ మిర్యాలగూడ విద్యుత్ డీఈ కార్యాలయంలో అధికారిగా బాధ్యతలు స్వీకరించి వారెవరూ ఏడాది పాటు పనిచేయకముందే బదిలీపై వెళ్తున్నారు. తాజాగా ఆరు నెలలు కూడా నిండక ముందే డీఈ శ్రీనివాస సుధీర్ కుమార్‌ను ఉన్నతాధికారులు యాదాద్రి భువనగిరి జిల్లాకు బదిలీ చేయడంతో విద్యుత్‌శాఖలో జోరుగా పుకార్లు షికార్లు చక్కర్లు కొడుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో టీఎస్‌పీఎస్పీ పరిధిలో ఎక్కడ లేని విధంగా మిర్యాలగూడ డివిజన్‌లో పరిస్థితి నెలకొంది. విజిలెన్స్‌అధికారులు ఈ కార్యాలయంపై ప్రత్యేక దృష్టిసారించినట్టు విశ్వసనీయ సమాచారం.

- ఏండ్ల తరబడి తిష్ట...
- ఇష్టారాజ్యంగా ఉద్యోగుల తీరు
- పట్టించుకోని ఉన్నతాధికారులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ సబ్‌డివిజన్ విద్యుత్ కార్యాలయంలో 2022 మార్చిలో ఏసీబీ దాడులతో డీఈ మురళీధర్‌రెడ్డి పట్టు బడ్డారు. అదే సమయంలో దేవరకొండ డీఈ శ్రీనివాస్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించగా మూడు నెలలు పనిచేసిన తరువాత డీఈగా వెంకటేశ్వర్లును నియమించారు. డీఈ ఎ.వెంకటేశ్వర్లు మిర్యాలగూడ మండల నివాసి కావడంతో ఏడాది వరకు పనిచేయగా అతన్ని బదిలీచేశారు. ఆ తరువాత సిద్దిపేట నుంచి శ్రీనివాస్ బదిలీపై మిర్యాలగూడకు రాగా వారం రోజుల వ్యవధిలోనే కర్నూలుకు బదిలీ చేశారు. ఆ తరువాత ఎస్.వెంకటేశ్వర్లు డీఈగా రాగా మూడు నెలలు పనిచేసిన తరువాత నల్లగొండకు బదిలీ చేశారు. ఆ తరువాత శ్రీనివాస సుధీర్‌కుమార్ మిర్యాలగూడకు డీఈగా ఇన్‌చార్జి బాధ్యతలు స్వీకరించగా రెండు నెలల వ్యవధిలో తిరిగి వెనక్కి పంపి డీఈగా విద్యాసాగర్‌ను నియమించారు. రెండు నెలల తరువాత విద్యాసాగర్‌ను బదిలీ చేసిశ్రీనివాస సుధీర్‌కుమార్‌కు గతేడాది అక్టోబర్‌లో మిర్యాలగూడ డీఈగా కేటాయించారు. కనీసం ఆరు నెలలు గడవకముందే ఇటీవల బదిలీ చేశారు. డీఈలు వచ్చిన కాలం మినహా మిగతా మొత్తం ఇన్‌చార్జిల పాలనలో కొనసాగుతుంది.

25 ఏండ్లుగా సబ్ డివిజన్‌లోనే విధులు...

20 ఏండ్లకుపైగా మిర్యాలగూడ సబ్ డివిజన్‌లో పనిచేసే సిబ్బంది కొందరు పాతుకోని పోయి శాఖలో ఉన్నతాధికారులను లెక్కచేయకుండా తమ ఇష్టారాజ్యంగా పనిచేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్‌లో నివాసముంటూ తమకు బదులుగా శ్రగ్రివేట్ సిబ్బందిని నియమించుకోని పనులు చేయిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

మచ్చుకు కొన్ని...

మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఓ లైన్ ఇన్‌స్పెక్టర్ విద్యుత్‌శాఖలో హెల్పర్‌గా చేరి సహాయ లైన్‌మెన్, లైన్‌మెన్‌గా పనిచేసి ఇటీవల లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొంది సబ్ డివిజన్‌లో పనిచేస్తున్నారు. స్థానికంగా నివాసముంటున్న ఒకరు హెల్పర్‌గాపనిచేసి ఏఎల్‌ఎం, లైన్‌మెన్, లైన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. విద్యుత్‌శాఖలో హెల్పర్‌గా విధుల్లో చేరిన ఇద్దరు సహాయ లైన్‌మెన్‌లుగా, లైన్‌మెన్‌లుగా, లైన్ ఇన్‌స్పెక్టర్లుగా, సబ్ ఇంజనీర్లుగా ఒకే సబ్ డివిజన్‌లో 20 ఏండ్లుగా పనిచేస్తున్నారు.విద్యుత్ ఏఈ ఒకరు సబ్ డివిజన్‌లోనే 20 ఏండ్లకు పైగా విధులు నిర్వరిస్తున్నారు.

విద్యుత్ ఉద్యోగులే బినామీ కాంట్రాక్టర్లు

రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మిర్యాలగూడ డివిజన్‌లో విద్యుత్ శాఖలో పనిచేసే ఉద్యోగులే బినామి కాంట్రాక్టర్లుగా వ్యవహరిస్తూ పనులు చేస్తుండగా తమకు సహకరించని అధికారులపై ఫిర్యాదులు చేయడంతోపాటుగా పైరవీలు చేసి బదిలీలు సైతం చేయిస్తున్నారు. రాజకీయ పార్టీల నాయకుల వెంట తిరుగుతూ వారితో అధికారులకు ఫోన్‌లు చేయించి బెదిరింపులకు దిగుతున్నారు.

మిర్యాలగూడలో ఒక లైన్ ఇన్‌స్పెక్టర్, మండలంలోని ఓ గ్రామంలో పనిచేసే ఆర్టిజన్ సిబ్బంది మరొకరు, సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తించే ఆర్టిజన్ ఉద్యోగి ఒకరుబినామీ కాంట్రాక్టర్లుగా పనిచేస్తున్నారు.వేములపల్లి మండలంలో పనిచేసే ఓ ఆర్టిజన్ కాంట్రాక్టర్ అవతారం ఎత్తి విద్యుత్‌శాఖ విధులకంటే కాంట్రాక్ట్ పనులు ఎక్కువ చేస్తున్నారనే ఆరోపణలుఉన్నాయి.

విద్యుత్ శాఖలోని ఓ ఉన్నతాధికారి గతంలో ఇద్దరి పేరిట బినామి కాంట్రాక్టర్ లైసెన్స్‌లు ఉండగా ఇటీవల మరో రెండు తీసి ఆయా సబ్ డివిజన్‌లలో పనులుచేయిస్తూ భారీగా అక్రమార్జన సాగిస్తున్నారనే ఫిర్యాదులుఉన్నాయి.గతంలో మిర్యాలగూడ ప్రాంతంలో పనిచేసిన ఓ ఉన్నతాధికారి బంధువుల పేరుతో కాం ట్రాక్ట్ లైసెన్స్ పొంది పనులు చేయిస్తున్నారని ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి.

యూనియన్ల ఆందోళనతో ఉన్నతాధికారుల విచారణ...

రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా విద్యుత్‌శాఖలో పనిచేసేఉద్యోగులకు చెందిన రెండు ప్రధాన సంఘాల వారు ఉద్యోగులు పనిచేసే చోట స్థానికంగా నివాసం ఉండాలని ధర్నాలు చేయడంతో ఉన్నతాధికారులు తీవ్రంగాపరిగణించారు. దీనిపై ఇటీవల బదిలీపై వెళ్లిన డీఈ సంఘాల వారు ఆందోళన కంటే ముందు సర్క్యులర్ ఇచ్చారు. ఉద్యోగులు స్థానికంగా ఉండడం లేదని సంఘాల వారే స్వయంగా ధర్నాలకు దిగుతున్న తీరుతో విద్యుత్‌శాఖ పరువు బజారున పడినట్లుగా ఉన్నతాధికారుల చర్యలకు దిగి దశలవారీగా బయోమెట్రిక్ హాజరు అమలు చేయనున్నట్లు సమాచారం. ఇదే విధానం కొనసాగితే విద్యుత్ శాఖను ప్రభుత్వం ప్రైవేట్‌పరం చేసేఅవకాశం ఉందని భావించిన ఉన్నతాధికారులు ప్రక్షాళన చర్యలు చేపడుతున్నారు. ఇకనైనా విద్యుత్ శాఖఉన్నతాధికారుల దృష్టి సారించి సుదీర్ఘంగా పనిచేస్తున్నసిబ్బందిని బదిలీ చేయడంతోపాలుగా బయోమెట్రిక్ హాజరు విధానం అమలు చేయాలని కిందిస్థాయి సిబ్బంది కోరుతున్నారు.

విధులకు తప్పనిసరిగా హాజరు కావాల్సిందే...
శ్రీనివాసచారి ,విద్యుత్ డీఈ, మిర్యాలగూడ

విద్యుత్ ఉద్యోగులు తప్పనిసరిగా విధులకు హాజరుకావాల్సిందే ఎవరి డ్యూటీ వాళ్ల సక్రమంగా నిర్వర్తించివినియోగదారులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి.ప్రైవేట్ వ్యక్తులను అనుమతించేది లేదు. 24గంటలువిద్యుత్ అంతరాయం లేకుండా సరఫరాఅందించాల్సిందే. ఈ రోజు బాధ్యతలు స్వీకరించా.విద్యుత్ సంస్థలో అవకతవకలు లేకుండా చర్యలుతీసుకుంటా. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు.



తిరుమలగిరి సాగర్

వృథా కాకుండా...
సాగుకు నీరందించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-పెద్దవూర

సాగునీరు వృథా కాకుండా రబీ సాగుకు నీళ్ల విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.బుధవారం ఆమె నల్గొండ జిల్లా, పెద్దవూర మండలం, కుంకుడు చెట్టు తండా వద్ద ఏ ఎంఆర్పి కింది డి- 8 ,9 కాలువలను పరిశీలించారు. ఎక్కడా పంటలకు ఇబ్బంది కలగకుండా, ముఖ్యంగా పంటలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు సాగునీటిని నియంత్రించాలని, ఇరిగేషన్ అధికారులతో పాటు, రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆమె ఆదేశాలు జారీ చేశారు .ఎక్కడైనా సాగునీరు వృథా అవుతున్నట్లయితే వెంటనే నియంత్రించాలని, అవసరమున్న చోట సాగునీరు క్రమబద్ధీకరిస్తూ అందించాలని చెప్పారు. డి 8,9 ద్వారా సుమారు 36 కిలోమీటర్ల పరిధి ఉండగా, 27 వ కిలోమీటర్ల వరకు సాగునీరు ఎలా వస్తున్నదో కలెక్టర్ తిరిగి పరిశీలించారు. ఆమె రైతులతో మాట్లాడారు. ఇంకా ఎన్ని రోజులకు పంట కోతకు వస్తుందని ప్రశ్నించగా? నెల రోజుల్లో కోతకొస్తుందని రైతులు తెలిపారు.అయితే రానున్న 20, 25 రోజులు సాగునీటిని క్రమబద్ధీకరిస్తూ అందించినట్లయితే రైతుల పంటలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా బయట పడతారని, ఈ విషయంపై ఇంజనీరింగ్ అధికారులు దృష్టి సారించాలని అన్నారు. రైతులు సైతం పంటకాలువలను తెంపకుండా చూడాలని, నీటిని మళ్ళించవద్దన్నారు. గండ్లు కొట్టి నీరు మళ్ళించుకోవడానికి ప్రయత్నించినట్లయితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయంలో రైతులు పూర్తి సహకారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ వెంట స్పెషల్ ఆఫీసర్ గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యాదన్ కుమార్, వ్యవసాయ అధికారి సందీప్ రెడ్డి, ఎంపీడీఓ సుధీర్ కుమార్,ఇంజనీరింగ్ ,అధికారులు ఉన్నారు .

దర్తీ ఆబ జన్ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకం పై అవగాహన కల్పించిన కలెక్టర్

తిరుమలగిరి సాగర్ : మండలంలోని రంగుండ్ల గ్రామాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం సందర్శించారు. 'దర్తీ ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్' పథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈసందర్భంగా ఈ పథకం కిందపనులు చేపట్టేందు ఉన్న అవకాశాలు, తదితర అంశాలపై ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ పథకంలో భాగంగా గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన ,పనులు చేపట్టడం, కనీస వసతులు ఏర్పాటు చేయడం వంటివి ఆయా శాఖల ద్వారా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా రంగుండ్ల తండలో జల్ జీవన్ కింద పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా వాన నీటి కట్టడాలను చేపట్టాలని, గ్రామంలో అన్ని ప్రభుత్వ సంస్థల్లో సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.ఈ పథకం ద్వారా చేపట్టే పనులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా అవసరమైన నిధులు సమకూర్చడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఈ పథకం అమలులో భాగంగా జిల్లా కలెక్టర్ పైలెట్ పద్ధతిన ముందుగా రంగుండ్ల తండాను ఎంపిక చేశామని తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా ఇన్చార్జి గిరిజన అభివృద్ధి అధికారి, గృహ నిర్మాణ శాఖ పి డి రాజకుమార్ తదితరులు ఉన్నారు.

మూసీ నీటిని చివరి ఆయకట్టు వరకు అందించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



మూసీ కూడి కాలువ ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరు అందించి ఎండిపోతున్న పంటలను రక్షించాలని ,నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తిప్పర్తి మండలంలోని మామిడాల గోదారిగూడెం, ఎల్లమ్మ గూడెం ,యపలగూడెం ,ఆరెగూడెం గ్రామాల్లో ఆ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తిప్పర్తి ,నకరేకల్ రోడ్డు నుండి మామిడాల మీదుగా మడ్డులపల్లి వరకు వేస్తున్న రోడ్డు వెడల్పులో భాగంగా ఇడ్లు కోల్పోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని ,అదేవిధంగా నీరు లేక పొలాలు ఎండిపోతున్న రైతులకు కాలువల ద్వారా నీటిని అందించాలని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని, అదే విధంగా గ్రామాలలో మురుగు కాలువలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే లేని గ్రామాలలో మురికి కాలువలను సీసీ రోడ్లను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు భీమగాని గణేష్ అకిటి లింగయ్య పోకల శశిధర్ గండమల్ల యాదగిరి బోల్లెద్దు నాగయ్య ఊరుకొండ శ్రీనివాస్ రెడ్డి కుసుమ సంజీవరెడ్డి సతీష్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-నాగర్జున సాగర్

బుధవారం అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి నాగార్జున సాగర్ పోలీస్ స్టేషన్లో బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ హీరే కార్ రమేష్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ తో ,మాజీ ప్రధాన కార్యదర్శి సభావాత్ చంద్రమౌళినాయక్ ,మాజీ పట్టణ అధ్యక్షులు సల్లోజు శేఖరా చారి, మాజీ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పిట్ట సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రాయితీపై ఖాళీ ప్లాట్ల రెగ్యులరైజేషన్

- మున్సిపల్ కమిషనర్ డి. బాలయ్య

నవతెలంగాణ-నకిరేకల్

2020లో ఎల్ఆర్ఎస్ కోసం రూ. 1000 చెల్లించి రిజిస్టర్ చేసుకున్న ప్లాట్ యజమానులు అనుమతి లేని లేఅవుట్లలో ఖాళీ ప్లాట్ల రెగ్యులరైజ్ కోసం 25 శాతం ఫీజు రాయితీపై ఈ నెల 31 వరకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని మునిసిపల్ కమిషనర్ డి. బాలయ్య పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అదేవిధంగా అనుమతి లేని లేఅవుటలో 10 శాతం ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయి మిగతా కాని వాటిని కూడా సబ్ రిజిస్టార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ తో పాటు ఎల్ఆర్ఎస్ రుసుం చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఐద్వా పోరాటాలతోనే సాధికారత సాధ్యం

- పాలడుగు ప్రభావతి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి



నవతెలంగాణ-క్లాక్‌టవర్

ఐద్వా ఆవిర్భావ దినోత్సవంసందర్భంగా నల్గొండ లో ఐద్వా జెండావిష్కరణ. మహిళా హక్కుల సారధి ఐద్వా నిర్వహిస్తున్న పోరాటాలతోనే మహిళా సాధికారత సాధ్యమని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి తెలిపారు. ఐద్వా ఆవిర్భవా దినోత్సవం సందర్భంగా నల్గొండ దొడ్డికొమురయ్య భవనం వద్ద ఐద్వా జెండాను ప్రభావతి ఎగురావేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1981 లో సెప్టెంబర్ 12న ఐద్వా ఏర్పడిందని ఇది భారతదేశంలోని ప్రగతిశీల మహిళా ఉద్యమంలో ఒక ప్రముఖ సంస్థగా అవతరించిందని తెలియజేశారు. ఐద్వా ప్రధానంగా మహిళల హక్కులను, లింగ సమానత్వాన్ని, సామాజిక న్యాయాన్ని, నిర్ధారిత కూలీ హక్కులను, విద్యా ,ఆరోగ్య హక్కులను రక్షించడానికి పని చేస్తుందన్నారు. మోడీ పాలనలో మహిళాల పైన దాడులు పెరిగి పోయాయాని, మణిపూర్ మహిళలను చిత్రవదలకు గురించేసిన నిందితులను కాపాడటమంటే మహిళా వ్యతిరేక ప్రభుత్వమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి, పట్టణ జిల్లా కమిటీ సభ్యులు ఉమా, ఐలమ్మ ట్రస్ట్ కన్వీనర్ మేకల వరుణ సభ్యులు బోల్లేపల్లి మంజుల, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంలో ఐద్వా ముందంజలో ఉందని ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు బహురోజు ఇందిరా పేర్కొన్నారు. బుధవారం నకిరేకల్ పట్టణంలోని మూసీ రోడ్డులో ఐద్వా ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కమిటీ ఆధ్వర్యంలో ఐద్వా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడారు. 1980లో ఏర్పడిన ఐద్వా నాటి నుండి నేటి వరకు మహిళల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు మహిళలకు ఎన్నో హామీలు ఇచ్చిందని, నేటికీ తులం బంగారం హామీని అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా ప్రతినిధులు, స్థానికులు చొప్పరి మంగమ్మ, కనుకు భారతమ్మ, వనిత, కవిత, రమ్య, అంజమ్మ, లలిత, రాపోలు లక్ష్మమ్మ, శైలజ, బిక్షం, పావని పాల్గొన్నారు.

డ్రైయినేజీ, సీసీరోడ్లు నిర్మించాలి

నవతెలంగాణ -నాంపల్లి

మండలంలోని పస్నూరు గ్రామ పంచాయతీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పక్కనే ఉన్న ఎస్సీ కాలనీలో ప్రభుత్వం వెంటనే సీసీరోడ్లు నిర్మించి డ్రెయినేజీ ఏర్పాట్లు చేయాలని సీపీఐ(ఎం) నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలం పస్నూరు గ్రామంలో ప్రజా పోరు బాటలో భాగంగా ఆ పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ, బీసీ కాలనీలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షం పడితే వర్షపు



నీళ్ళు ఇండ్లలోకి చేరడం, రోడ్ల మొత్తం బురద చిత్తడిగా మారి దోమలు విపరీతంగా అవుతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఫించన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, కొమ్ము ముఖేష్, అందుగుల రాములు, బిక్షమయ్య, పర్వతాలు, శ్రీను, వెంకటయ్య పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాల కోసం.. కుస్తీ



సబ్జెక్టుల వారీగా విద్యార్థుల ప్రగతి పై ఆరా
నూటికి నూరు శాతం సాధించాలని వ్యూహం

నవతెలంగాణ-నకిరేకల్

ప్రాంతీయ సమన్వయకర్త : హలో ఆల్ ఆఫ్ యు గుడ్ ఈవెనింగ్ పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత ఎలా ఉంది.

ప్రిన్సిపాల్ : బాగానే ఉంది సార్.

ప్రాంతీయ సమన్వయకర్త : :మీ బ్రాంచ్ లో పలానా విద్యార్థిని ఇంగ్లీషులో వెనుకబడి ఉంది. దానికి మీరేం చేస్తున్నారు.

ప్రిన్సిపాల్ : ఆ విద్యార్థినిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం సార్. అవసరమైతే ప్రత్యేక శిక్షణ ఇస్తాం.

ప్రాంతీయ సమన్వయకర్త : పరీక్షల సమయం దగ్గర పడుతుంది. మీరు ఏం చేస్తారో చేయండి. ఆ విద్యార్థిని ఎట్టి పరిస్థితుల్లో నూటికి నూరు శాతం మార్కులు సాధించాల్సిందే.

ప్రిన్సిపాల్ : ప్రయత్నం చేస్తున్నాం సార్.

ప్రాంతీయ సమన్వయకర్త : ప్రయత్నం కాదు. మీ పర్ఫార్మెన్స్ చూపించాలి.

ప్రిన్సిపాల్ : అలాగే సార్.

ఇదండీ వరస. కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థుల ఉత్తమ ఫలితాల కోసం కుస్తీ జరుగుతున్న తీరిది. పదవ తరగతి చదివే విద్యార్థులు సబ్జెక్టుల వారిగా ఎవరెవరు వెనుకబడి ఉన్నారో పరిశీలించి వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే ఎలాంటి ఫలితాలు వస్తాయని ప్రతిరోజు జూమ్ మీటింగుల ద్వారా ఆరా తీస్తున్నారు. గతంలో జనవరి నెల వరకు అన్ని సబ్జెక్టులను పూర్తిచేసి మిగిలిన రెండు నెలలు రివిజన్ చేయించేవారు. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి మారింది. నవంబర్ నాటికి సబ్జెక్టులన్నింటినీ పూర్తి చేసి డిసెంబర్ నుండే ఆ సబ్జెక్టులను రివిజన్ చేస్తూ విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. వారానికోసారి, పక్షానికోసారి నిర్వహించిన పరీక్షలలో ఏయే విద్యార్థి ఏయే సబ్జెక్టులో ఎంతెంత శాతం వెనుకబడి ఉన్నారో పరిశీలిస్తున్నారు. ఆ విద్యార్థి మిగిలిన సబ్జెక్టులలో మెరుగ్గా ఉండి కేవలం ఒకే ఒక సబ్జెక్టులో వెనుకబడి ఉన్నట్లయితే ఫలితాలలో వెనుకబడిపోకుండా ఆ విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.

పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యేది 814 మంది విద్యార్థులు

నకిరేకల్ మండలంలో ఉన్న 8 ప్రభుత్వ పాఠశాలలో 233 మంది విద్యార్థులు, ఏపీఎం ఏడేడ్ పాఠశాల నుండి ముగ్గురు, గురుకుల బాలుర బాలికల పాఠశాలల నుండి 197 మంది 11 ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలల నుండి 381 మంది విద్యార్థులు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్నారు.

పది ఫలితాలే రేపటి భవిష్యత్తు

ఈనెల 21 నుండి 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ప్రారంభమవుతాయి. దీంతో కార్పొరేట్ పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచేందుకు ఆయా బ్రాంచ్ ల ప్రిన్సిపాల్స్ ను ఆదేశించారు. మా పాఠశాలలో 10వ తరగతిలో ఉన్న విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రచారం చేయడం. అదేవిధంగా సబ్జెక్టుల వారిగా వంద మార్కులు సాధించారని ప్రచారంతో విద్యార్థుల తల్లిదండ్రులను తమ వైపుకు తిప్పుకోవచ్చన్న ఆలోచన వ్యూహంలో ఒక భాగమే. దీంతో వచ్చే విద్యా సంవత్సరానికి అధిక సంఖ్యలో అడ్మిషన్లను రాబట్టుకునేందుకు ఇప్పటినుండే వ్యూహరచన చేస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
2
గురువారం | మార్చి 13, 2025 | www.navatelangana.com

'రైతుల సంక్షేమమే సొసైటీ లక్ష్యం'



నవతెలంగాణ-తుంగతుర్తి

రైతుల సంక్షేమమే లక్ష్యంగా పాలకవర్గం అధికార సిబ్బంది కలిసి పనిచేస్తున్నామని ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డీసీఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాలకవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు గత మూడు నెలల వరకు నిర్వహించిన లావాదేవీలపై సమీక్ష సమావేశం నిర్వహించి, రైతు సేవా సహకార సంఘం మహాసభను నిర్వహించాలని సూచించారు. తుంగతుర్తి సొసైటీ కార్యాలయంలో 844 బస్తాల యూరియా అందుబాటులో ఉందని కావలసిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాలకవర్గ పదవీ కాలాన్ని ఆరు నెలలు పొడిగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి వందనపు వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు మోడెం శ్రీలత, యాదగిరి, రామచంద్రు, మల్లయ్య, మజీదు, భిక్షం రెడ్డి, రామనర్సమ్మ, ఈదయ్య, యాకయ్య, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

'కొప్పుల వేణారెడ్డికి శుభాకాంక్షలు'



నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన కొప్పుల వేనారెడ్డిని భానుపురి బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం స్థానిక మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా వారు వేణారెడ్డిని కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భానుపురి బిల్డర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పంతంగి దశరథ, అధ్యక్షులు కాతోజు శంకర్, ఉపాధ్యక్షులు ముశం హరి, ప్రధాన కార్యదర్శి ఎస్.కె అబ్దుల్ రహమాన్, సహాయ కార్యదర్శి నల్లగుంట్ల సాయి మేఘన మోహన్, కోశాధికారి ఓరుగంటి సంతోష్ కార్యవర్గ సభ్యులు కల్లూరు శ్రీనివాసు పాల్గొన్నారు.

ప్రభుత్వం హామీలను అమలు పరచాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు
- జిల్లా వ్యాప్తంగా సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమం

నవతెలంగాణ-తుంగతుర్తి

అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన



తుంగతుర్తి..

హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆయన హాజరై ప్రజా సమస్యలపై సర్వే చేసి ప్రజలకు ఇచ్చిన హామీలు ఇంతవరకు ఏ ఒక్కటీ అమలు చేయలేదని ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం అన్ని గ్రామాలలో సమగ్రమైన సర్వే చేసి అర్హత కలిగిన ప్రజలకు హామీలను అమలు చేసి ప్రజా సమస్యలను నెరవేర్చాలని కోరారు. సీపీఐ(ఎం) అనునిత్యం ప్రజా సమస్యల కోసం పోరాడుతుందని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే అంతవరకు పోరాటం చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు పల్లా సుదర్శన్, పాలబిందెల జానయ్య, బందు సోమయ్య, లింగయ్య, బాలయ్య, నర్సిరెడ్డి, సావిత్ర తదితరులు పాల్గొన్నారు.



కోదాడ టౌన్

కోదాడటౌన్: సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు విమర్శించారు. బుధవారం మండలంలోని గొండ్రియాల గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా పోరుబాటలో భాగంగా గ్రామంలో ఇల్లు ఇల్లు తిరిగి సర్వే నిర్వహించి మాట్లాడారు. సంక్షేమ పథకాల పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 మాసాలు పూర్తయినప్పటికీ ఇచ్చిన ఒక్క వాగ్దానం కూడా అమలు నోచుకోలేదని ఆయన విమర్శించారు. ఇందిరమ్మ గృహాలు ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు వృద్ధాప్య పెన్షన్లు ఎక్కడ ప్రజలకు అందుబాటులోకి రాలేదని వారన్నారు. సమస్యల సాధన కోసం ఈనెల 17 18 తేదీల్లో అనంతగిరి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు జరుగు నిరాహార దీక్షలో ప్రజలు అధిక సంఖ్యలోపాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క సర్వే కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, నాయకులు మన్యం వెంకటయ్య, మండల కమిటీ సభ్యులు గోపతి బిక్షమయ్య, కొండమడుగుల చిన్న వెంకటేశ్వర్లు, ఎస్కే కబీర్, మల్లెపల్లి లక్ష్మణరావు, షేక్ లతీఫ్, వెలిశాల ప్రకాశం, బట్టు లింగయ్య పాల్గొన్నారు.

చివ్వెంల: సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో విలీనమైన గ్రామాలల్లో పేదలకు ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేసి ఉపాధి కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి అన్నారు. సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో



చివ్వెంలలో..

భాగంగా కుడకుడ బాగ్యనగర్ కాలనీలో ప్రజాసమస్యలపై సర్వేలో పాల్గొని మాట్లాడారు. వార్డులలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. ప్రజాపాలన పేరుతో సభలు నిర్వహించి సంక్షేమ పథకాలకు పేర్లు ప్రకటించడంతో సరిపోదని వెంటనే అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పి ప్రొసీడింగ్ ఇచ్చి డబ్బులు ఎకౌంట్లో జమ చేయడం లేదని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయని యెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) టూ టౌన్ కార్యదర్శి పిండిగ నాగమణి, కమిటీ సభ్యులు ఉయ్యాల నగేష్, కంచుగట్ల శ్రీను, మద్దికుంట్ల సైదులు, రమేష్, తిరుపమ్మ, రేణుక, అనూష, లింగమ్మ భారతమ్మ, పద్మ, లక్ష్మి, మల్లేశ్వరి పాల్గొన్నారు.

మునగాల: ఎండిన పంటలకు ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా అన్నారు. బుధవారం రేపాలలో పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఎండిన వరి పంటలను పరిశీలించి మాట్లాడారు. శ్రీరాంసాగర్ ద్వారా రైతాంగా నికి నీరందించటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ విధానాలతో రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి విడుదల షెడ్యూల్‌ను నమ్మి రైతులు బోరు బావుల కింద వరి వేశారని తెలిపారు. తీరా పొట్ట దశలో పొలాలుఎండి పోతున్నా పట్టించుకునే దిక్కేలేదన్నారు. ప్రభుత్వం



మునగాలలో..

ప్రజావ్యతిరేక విధానాలు అవలంబి స్తుందని విమర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాల యం ముందు ఆందోళన చేపడ తామని హెచ్చరించారు. ఈ పోరు బాట కార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు తుమ్మ సతీష్, వ్యకాస మండల కమిటీ సభ్య లు పేరెల్లి వెంకన్న, గుండు కాశయ్య, పార్టీ శాఖా కార్యదర్శి ఎర్ర వెంకటేశ్వర్లు, గుండు వీరయ్య, గంట వెంకటేశ్వర్లు, పలువురు రైతులు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్: ప్రజా సమస్యలపై బోరుబాట కార్యక్రమాన్ని మున్సిపాలిటీ పరిధిలో 11వ వార్డు రాయనిగూడెం గ్రామంలో బుధవారం ఇంటింటి సర్వే చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతున్నా ప్రజా సమస్యలు తీర్చలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) 3 టౌన్ కార్యదర్శి



సూర్యాపేట రూరల్..

చెట్లింకే యాదగిరి, రైతు సంఘం జిల్లా నాయకులు మందడి రామ్ రెడ్డి ,ఐద్వా జిల్లా కోశాధికారి మేఘన బోయిన సైదమ్మ, గ్రామ కార్యదర్శి నారాయణ వీరారెడ్డి, కామల్ల లింగయ్య, నల్ల మేకల అంజయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు మందడి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోదాడటౌన్: ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) పోరుబాటలో భాగంగా నడిగూడెం మండలం కేశపురం గ్రామంలో ఉపాధి హామీ కూలీల సర్వేలో పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ



కోదాడ టౌన్..

పాల్గొని మాట్లాడారు. పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ తీవ్రమైన ఎండలు ఉన్నందున మంచినీటి సౌకర్యం టెంటు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఎస్కే మస్తాన్, శాఖ కార్యదర్శి పప్పుల విజయ్ కుమార్, మొక్క జీడయ్య, పి ప్రశాంత్, శ్రీను, వీరయ్య, నాగయ్య, గాంధీ, యశోద, నాగలక్ష్మి, కోటమ్మ, స్వరాజ్యం,పూలమ్మ, ఎంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు: ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు



చిలుకూరులో..

పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగాటి రాములు అన్నారు. బుధవారం మండలంలోని బేతవోలు మాధవ గూడెం గ్రామాలలో సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమాలు నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాలలో సర్పంచులు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు లేకపోవడంతో పరిపాలన కుంటుపడిపోయింది అన్నారు. సమస్యలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజలతో ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జె నరసింహ, రావు బేతవోల్ కార్యదర్శి పిల్లి వీరమల్లు, మండల కమిటీ సభ్యులు గద్దపాటి కిరణ్ పాల్గొన్నారు.

చింతలపాలెం: ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వట్టేపు సైదులు అన్నారు. మేళ్లచెరువు మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్



చింతలపాలెంలో..

అధికారంలోకి వచ్చే పదిహేను మాసాలు దాటినప్పటికీ ఏ ఒక్క వాగ్దానం కూడా అమలు జరగలేదని ఆయన విమర్శించారు. మేళ్లచెరువు మండల కేంద్రంలో ఇందిరమ్మ కాలనీలో 600 కుటుంబాలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని, కరెంటు మంచినీటి సౌకర్యం, రోడ్లు, డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని సంబంధిత అధికారులను డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందుల సుందర్ మౌలేశ్వరరెడ్డి, మండల నాయకులు గుండు సైదులు, బద్దుల సైదులు, ఎం అశోక్, ఆదినారాయణ, సైదులు, సునీత, పద్మ పాల్గొన్నారు.

ఇంటి పన్నులు వందశాతం వసూలు చేయాలి



- జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి పి.రాంబాబు

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజల నుండి ఇంటి పన్నులు 100శాతం వసూలు చేయాలని చెల్లించని గృహ యజమానులకు నోటీసులు జారీ చేసి జప్తు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి పి.రాంబాబు తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో రెవిన్యూ అధికారులతో బకాయి పన్నుల వసూలుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. 100శాతం పన్నులు వసూలు చేయనిచో సంబంధిత రెవిన్యూ అధికారులు, బిల్ కలెక్టర్‌ల జీతాలు నిలుపుదల చేయడం జరుగుతుందని హెచ్చరించారు. టార్గెట్ ప్రకారం రోజుకు 26 లక్షలు వసూలు చేయాలని ఆదేశించారు. సెలవు దినాలలో కూడా పన్నులు వసూలు చేయాలని ఎవరికి ఎలాంటి సెలవులు ఇవ్వబడదన్నారు. వివిధ శాఖలలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు, విద్యా సంస్థల వారు, ఇతర బకాయి దారులు వెంటనే మున్సిపాల్టీకి పన్నులు చెల్లించాలని చెలించనిచో తగు చర్యలు తీసుకో బడునన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, ఆర్వో కళ్యాణి, ఆర్ఐలు పాల్గొన్నారు.

గోపయ్య సేవలు స్ఫూర్తిదాయకం

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల వేనారెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

మాజీ శాసన సభ్యులు ఎడ్ల గోపయ్య సేవలు స్ఫూర్తిదాయకమని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక రాపోల్ గుడి దగ్గర ఉన్న ఎడ్ల గోపయ్య విగ్రహం దగ్గర జరిగిన వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ ప్రాంతాలలో 60 ఏండ్ల క్రితం పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందజేసేందుకు గోపయ్య హాస్టల్స్ స్థాపించారని కొనియాడారు. మాల మహానాడు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎడ్ల ముక్కంటి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పూర్వ ప్రభుత్వ న్యాయవాది తల్లమల్ల హసేన్, మాల మహానాడు గౌరవ అధ్యక్షులు బోల్లెద్దు దశరథ, బోల్లెద్దు బుచ్చి రాములు, బోల్లెద్దు గోపయ్య, న్యాయవాదులు ఏడిండ్ల అశోక్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ న్యాయవాది వసంత సత్యనారాయణ పిల్లే యాదవ్, పిండిగ అశోక్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బొయిల అఖిల్, ఎడ్ల గోపయ్య మనవడు ఎడ్ల గోపి, డిఆర్, పిడమర్తి శంకర్, వల్దాసు దేవేందర్ , నామ వేణు తదితరులు పాల్గొన్నారు.

ఎండిన పంట పొలాల పరిశీలన



నవతెలంగాణ-మోతె

మండల పరిధిలోని రావి పహాడ్ గ్రామంలో బుధవారం ఎండిన పంట పొలాలను రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండా వెంకటరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీరాంసాగర్ నీళ్లు ఇవ్వకపోవటం వలన మోతె మండలంలో పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కండ్ల ముందు ఎండిపోయిన పంట పొలాలను పశు వులను మేపుతుంటే మనసు తరించకపోతుందని బాధ వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. రైతుల బాధలను అర్థం చేసుకొని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని లేనియెడల సంఘం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన దిగుతామని హెచ్చరించారు. ఆయన వెంట రైతు సంఘం నాయకులు సోమ గాని మల్లయ్య, కాంపాటి శ్రీనివాస్, ఎర్రబోయిన మల్సూరు, దాసరి వెంకన్న వెలుగు మధు, చేగువేరా పాల్గొన్నారు.




దిగొచ్చిన టోల్‌గేట్ యాజమాన్యం

నవతెలంగాణ-నేరేడుచర్ల

నెల రోజులుగా నేరేడుచర్ల మండల ఫోర్ వీలర్ యాజమాన్యులను ఇబ్బందుల గురిచేస్తున్న చిల్లేపల్లి టోల్ గేట్ యాజమాన్యం బుధవారం నిర్వహించిన అఖిలపక్షం ఆధ్వర్యంలో జరిపిన ధర్నాతో దిగివచ్చి నేరేడుచర్ల పట్టణ ఫోర్‌వీలర్ యాజమాన్యులకు టోల్‌గేట్ రుసుము నుండి మినహాయింపు ఇస్తానని హామీ ఇచ్చింది. దీంతో నాయకులు సమ్మె విరమించారు. నేరేడుచర్ల పట్టణ అఖిలపక్ష నాయకులు టోల్ గేట్ యాజమాన్య నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామంలో గల వ్యవసాయ చెక్ పోస్ట్ సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డుపై బుధవారం ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ టోల్ గేట్ పరిధిలోని 20 కిలోమీటర్ల పరిధిలో గల ఫోర్ వీలర్స్ యాజమాన్యులకు టోల్ గేట్ ఫీజు నుండి విముక్తి కలిగించాలని కోరుతూ ధర్నా నిర్వహించి నిరసన ర్యాలీ చేపట్టారు. దీంతో టోల్ గేట్ యాజమాన్యం దిగివచ్చి నేరేడుచర్ల పట్టణ ఫోర్ వీలర్ వాహనదారులకు టోల్ గేట్ ఫీజు నుండి విముక్తి కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. గురువారం నుండి నేరేడుచర్ల పట్టణ ఫోర్ వీలర్ యాజమాన్యులు ఆధార్ కార్డుతో పాటు ఫోర్ వీలర్ ఆర్సి బుక్కు తీసుకొని వచ్చి టోల్ గేట్ కంప్యూటర్ వద్ద నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ అఖిలపక్ష ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ(ఎం), సీపీఐ, జనసేన తదితర పార్టీ నాయకులు కొనతం చిన్న వెంకటరెడ్డి, బచ్చలకూరి ప్రకాష్, దొండపాటి అప్పి రెడ్డి, చందమల్ల జయ బాబు, నాగండ్ల శ్రీధర్, తాళ్ల సురేష్ రెడ్డి, చిత్తలూరి సైదులు ధనుంజయ నాయుడు, సరికొప్పుల నాగేశ్వరరావు, ఏ లక్ష్మి, దేవి రెడ్డి నాగిరెడ్డి ,సంకల మధ్రి. సత్యనారాయణ రెడ్డి, రణపంగా నాగయ్య, గంటా సైదులు, కృష్ణమూర్తి, పాండు పాల్గొన్నారు.


రవాణా రంగ కార్మికుల సమస్యలపై 24న చలో ఢిల్లీ



నవతెలంగాణ-సూర్యాపేట

ట్రాన్స్ పోర్ట్ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న నిర్వహించే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి యం.రాంబాబు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సట్టు యాదగిరి అధ్యక్షతన జరిగిన ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. చాలా కాలంగా సామాజిక సంక్షేమ బోర్డు కోసం కార్మికులు డిమాండ్ చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం స్పందించటం లేదన్నారు. కార్మిక చట్టాలను కోడ్‌ల మార్పు చేయటం వలన కార్మిక ప్రయోజనాలు దెబ్బతింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి రవాణా కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలనీ పలు మార్లు రాయబారాలు చేసినా స్పందించని నేపథ్యంలో ఛలో ఢిల్లీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రవాణా కార్మికులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు వజ్జే సైదయ్య, సహాయ కార్యదర్శులు బచ్చలకూరి స్వరాజ్యం, పంతం వెంకన్న, జిల్లా నాయకులు ఇరుగు రమేష్ పాల్గొన్నారు.

మహిళా హక్కుల కోసమే ఐద్వా



నవతెలంగాణ-మునగాల

మహిళల హక్కులు వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఐద్వా పనిచేస్తుందని ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు షేక్ ఖాజాబీ అన్నారు. బుధవారం జగన్నాథ పురంలో ఐద్వా ఫౌండేషన్ డేను నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు సాధించుకున్న అనేక హక్కులు ఐద్వా పోరాటాల ఫలితమే అన్నారు. మహిళకు ఆస్తిలో హక్కు, స్థానిక సంస్థలో రిజర్వేషన్లు. సమాన పనికి సమాన వేతనం చట్టం, గృహహింస వ్యతిరేక చట్టం, నిర్భయ, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు లాంటి అనేక చట్టాలు ఐద్వా సా ధించిన విజయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కమిటీ సభ్యురాలు వెంపటి మైస మ్మ. గ్రామ కమిటీ సభ్యురాలు వీ రబోయిన గురవమ్మ, షేక్ మీరా భీ, షేక్ జాని బీ, జిల్లె పల్లి ఎల్లమ్మ వీరబోయిన సంధ్య రాణి, వెంపటి నిర్మల, దొడ్డి సుభద్ర, తిరుపమ్మ పాల్గొన్నారు.

కోదాడ సీఐగా శివశంకర్ బాధ్యతలు



నవతెలంగాణ-కోదాడ టౌన్

కోదాడ పట్టణ నూతన సీఐగా శివశంకర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ పట్టణంలో ఎలాంటి అసాంఘిక చర్యలకు పాల్పడినా, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. ప్రజలు వేసవికాలం వస్తుండడతో దొంగల బెడద ఎక్కువ ఉన్నందున వివిధ పట్టణాలకు గ్రామాలకు వెళ్లేవారు పోలీసు వారికి తెలియజేయాలని బజారులలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు పరిసర ప్రాంతాల్లో కనిపిస్తే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నూతన సీఐకి పోలీసు సిబ్బందితో పాటు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఐద్వా ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-మఠంపల్లి



అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం మండలంలోని చౌటపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షురాలు తంగళ్ళ వెంకటచంద్ర మాట్లాడుతూ అఖిలభారత ప్రజాతంత్రం మహిళా సంఘం 1981 మార్చి 12న మద్రాసు నగరంలో అఖిలభారత ప్రజాతంత్ర మొట్టమొదటి మహాసభ జరిగిందని, ఆమహాసభలోనే ఐద్వా ఏర్పడిందిని గుర్తు చేశారు. నాటినుండి నేటి వరకు సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పట్టణాల్లో, గ్రామాల్లో మహిళల సమస్యల కోసం బలమైన మహిళా ఉద్యమాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ప్రజాసంఘాలతో కార్మికులు,రైతులు యువత, విద్యార్థుల వంటి సాధారణ సంఘాలతో కలిసి పనిచేస్తూ ప్రజా హక్కుల సాధన కోసం ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేశారు. శాఘంరెడ్డి సీతమ్మ సంఘం పతాక ఆవిష్కరణ చేయగా ఈకార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మాజీ కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి,మామిడి గోవిందమ్మ శిరీష, పద్మలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సాన్వికకు జాతీయస్థాయి ర్యాంక్



నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఇటీవల ఎయిమ్స్ ఒలంపియాడ్ హంట్ 2024-25కి గాను జాతీయస్థాయిలో గణితం, సైన్స్ అంశాలపై నిర్వహించిన టాలెంట్ సెర్చ్ పరీక్షలో హుజూర్నగర్ పట్టణానికి చెందిన సాన్విక ప్రజ్ఞకు ప్రథమ ర్యాంక్ సాధించింది. సాన్విక స్థానిక గ్రీన్ వుడ్ పాఠశాలలో రెండవ తరగతి చదువుతోంది. ఈ మేరకు పై సంస్థ మేనేజ్మెంట్ ఈనెల తొమ్మిదో తారీఖున హైదరాబాద్ రవీంద్రభారతిలో ఒక అభినందన సభ ఏర్పాటు చేసింది. సాన్విక ప్రజ్ఞకు అభినందన పత్రం అందజేసింది. సాన్విక ప్రజ్ఞ పట్టణానికి చెందిన చింతలపూడి రాజేష్ దివ్యల కూతురు. రాజేష్ చింతలపూడి రాములు మనవడు. గ్రీన్ వుడ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం కూడా సాన్విక ప్రజ్ఞను అభినందించింది.

ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు ఉత్సాహం

- 25 శాతం రిబేటు సదుపాయాన్ని వినియోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట

ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకునేందుకు దరఖాస్తు దారులు స్వతహాగా ముందుకు వస్తున్నారని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్ఆర్‌యస్ అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ద్వారా ప్రజలకు వెసులుబాటు కల్పించిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోని తమ ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఫీజు చెల్లించిన దరఖాస్తుదారులకు రిబేటును మినహాయిస్తూ వెంటనే ల్యాండ్ రెగ్యులైజేషన్‌కు సంబంధించిన ప్రోసోడింగ్‌లు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. సూర్యాపేట మున్సిపాలిటీలో ఇప్పటి వరకు 961 మంది ఫీజు చెల్లింపులు పూర్తి చేశారని పేర్కొన్నారు. ఎల్ఆర్‌యస్ క్రింద 4 కోట్ల 88 లక్షల రూపాయలు రుసుము వసూలు అయిందని పేర్కొన్నారు. బుధవారం 36 మంది ఫీజు చెల్లింపు చేశారని ఎల్ఆర్ఎస్ క్రింద 19,66,000 రుసుము వసూలూ అయిందని కలెక్టర్ వివరించారు. దరఖాస్తు దారులు తమ సందేహాలను హెల్ప్ డస్కులలో సంప్రదించవచ్చని తెలిపారు. బఫర్, ఎఫ్ టి ఎల్, చెరువులు, కుంటలు వంటి నిషేధిత జాబితాలో ప్రాంతాలను మినహాయిస్తే, ఇతర ప్రాంతాలలోని ప్లాట్లకు ఆన్లైన్‌లో సులభంగా అనుమతి లభిస్తుందన్నారు. చెరువులు నీటి వనరులకు సమీపంలో కనీసం 200 మీటర్ల దూరంలో ఉన్న స్థలాలకు రెవెన్యూ, నీటిపారుదల శాఖ అనుమతులు తప్పనిసరి అని కలెక్టర్ వెల్లడించారు. ఎల్ ఆర్ ఎస్ అర్హత లేని స్థలాలపై చెల్లించిన ఫీజులు 90 శాతం రిఫండ్ అవుతుందని 10శాతం ప్రాసెసింగ్ చార్జెస్ కింద తీసుకుంటారని పేర్కొన్నారు. ఆగస్టు 26, 2020 నాటి వరకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ కలిగి గతంలో ఎల్ఆర్ఎస్ కోసం ఒక వెయ్యి రూపాయలు చెల్లించిన వారు వెంటనే ఎల్ఆర్ఎస్ లాగిన్ ద్వారా ఫీజు చెల్లించి ఫీజులో 25 శాతం రాయితీ పొందాలని కోరారు. అనుమతి లేని లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే రానున్న కాలంలో ప్రజలు ఇబ్బందులకు గురి అయ్యే ఆస్కారం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సబ్ రిజిస్టార్ అంబేద్కర్ టిపిఓ సోమయ్య, టి పిఓ ఎస్ శశికుమార్, ఆర్ఓ కళ్యాణి, రత్న ప్రసాద్ పాల్గొన్నారు.

మార్కెట్లో రైతుల ప్రతి సమస్యనూ పరిష్కరిస్తాం

- చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన కొప్పుల వేణారెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

మార్కెట్‌లో రైతులందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తానని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 40 ఏండ్ల రాజకీయ జీవితంలో ఏనాడూ పదవి ఆశించని తనకు చైర్మెన్ పదవి కట్టబెట్టిన దామన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో సూర్యాపేట మార్కెట్లో అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. పెద్ద ఎత్తున నూతన కమిటి అభినందన సభ నిర్వహిస్తామని పేర్కొన్నారు. మార్కెట్ పాలకవర్గ ఏర్పాటుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, ఎంపీ రఘువీర్ రెడ్డిలతో పాటు పెద్దలు కుందూరు జానారెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డిలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

మార్కెట్ చైర్మెన్‌గా కొప్పుల వేణారెడ్డి, వైస్ చైర్మెన్‌గా గట్టు శ్రీనివాస్, సభ్యులుగా ధరావత్ వీరన్న నాయక్, దాసరి తిరుమలరావు, నకిరేకంటి బాలకృష్ణ, పి.వెంకన్న, గొపగాని పెదవెంకన్న, ఎం.దామోదర్‌రెడ్డి, ఏ.కేశవులు, గోగుల పద్మ, చిన్నోజు నరసింహాచారి, షేక్ అబ్దుల్ కరీం, ఉప్పల సత్యనారాయణ, మాద్గుల నవీన్‌కుమార్‌ల చేత మార్కెట్ కార్యదర్శి సంతోష్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు.

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా కమిటీ సమావేశం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా కమిటీ సమావేశం కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించారు.సమావేశానికి నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కొంద్రపల్లి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కూరెల్ల యాదగిరి హాజరై నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగా పి.రమేష్, అధ్యక్షులుగా రాజెల్ల, ఉపాధ్యక్షులుగా సిహెచ్.శాంత, ప్రధాన కార్యదర్శిగా సంతోష, కార్యవర్గ సభ్యులుగా మరో ఆరుగుర్ని ఎన్నుకున్నారు.ఈ కార్యక్ర మంలో ప్రవీణ్, రాహుల్, సునిత, శోభారాణి, సుశీల, కవిత పాల్గొన్నారు.



3

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

గురువారం | మార్చి 13, 2025 | www.navatelangana.com

అమ్మానాన్నా అనాథాశ్రమంలో ఉచిత వైద్యశిబిరం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని అమ్మా నాన్నా అనాథాశ్రమంలోని అనాథలకు బుధవారం బౌంటియస్ ఎకోలైట్ కంపెనీ ఆధ్వర్యంలో సర్వేజన ఫౌండేషన్ వారు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. అనాథలకు ఎముకలకు సంబంధించిన వైద్యం, రక్త పరీక్ష, ఎక్స్‌రేలు చేశారు.600 మంది అనాథలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కంపెనీ వైస్‌ప్రెసిడెంట్ వెంకటనాగార్జునబాబు, రామకృష్ణ, నరేశ్, సర్వేజన ఫౌండేషన్ సీఓఓ ప్రవీణ్ పాల్గొన్నారు.

ఆర్టీఐ ఆక్టివిస్ట్స్ ఫోరం మండలాధ్యక్షునిగా మల్లయ్య

నవతెలంగాణ-గుండాల

సమాచార హక్కు చట్టం ఆక్టివిస్ట్స్ ఫోరం మండల అధ్యక్షులుగా తుర్కలశాపురం గ్రామానికి చెందిన పురుగుల మల్లయ్య ఎన్నికయ్యారు.ఈ మేరకు జిల్లా అధ్యక్షులు భూపతి నవీన్ కుమార్,ప్రధాన కార్యదర్శి కొండం నాగరాజుల ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయినా మల్ల య్య మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని,ఆర్టీఐపై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. అన్నారు. సమాచార హక్కు చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని,ఆ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం సాధ్యమన్నారు.తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్రఅధ్యక్షులు, జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.



ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటున్న రైతులు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం రేణిగుంట బేగంపేట గ్రామాల పరిధిలోని వాగు నుండి అక్రమ ఇసుక తరలింపు అఖిలపక్షం ఆధ్వర్యంలో రైతులు అడ్డుకుంటున్నారని గ్రామస్తులు, రైతులు చెప్పారు.బుధవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ కొందరు ఆగాన లేకుండా అనాలోచితంగా ఇసుక అక్రమతరలింపులో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారం ఉందని ప్రకటించడం సబబు కాదన్నారు. ఇసుక తరలింపు విషయంలో బీర్ల ఐలయ్య కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు చెప్పినట్లు గుర్తు చేశారు. కేవలం రైతులు అఖిలపక్షం ఆధ్వర్యంలో అక్రమ ఇసుక రవాణా అడ్డుకుంటున్నట్లు మరోసారి గుర్తు చేశారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని,ఖాళీగా ఉన్న బోధనా సిబ్బందినీ వెంటనే భర్తీ చేయాలని, విశ్వవిద్యాలయాల బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ కేటాయించాలి వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ జూపల్లి దీపిక డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరవింద్, సాయికిరణ్, మధు పాల్గొన్నారు.

ప్రజాపోరులో పనిచేస్తూ అమరుడైన విక్రమ్ అన్న

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రజాపోరులో ప్రజల కోసం పనిచేస్తూ ముష్కరుల దాడిలో విక్రమ్ అలియాస్ మందడి సత్తిరెడ్డి అమరుడయ్యారని, ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో బుధవారం సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యా లయంలో విక్రమ్ 32వ వర్ధంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరిసహదేవ్, ఏఐకెఎంఎస్. జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కల్లెపు ఆడివయ్య, బేజాడికుమార్, ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఆర్.సీత, నాయకులు కొమురయ్య, మార్కొండయ్యా, ఆంజనేయులు, తమ్మడి అంజయ్య,రమేష్, వెంకటేష్, ప్రవీణ్,ఉదయ్,సుంచు రాములు పాల్గొన్నారు.





పాదాచారుల దారి కాదది.. జారుడుబండ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు రైల్వే గేట్ అండర్ పాస్ నిర్మాణ పనులు ఏ సమయాన చేపట్టారో కానీ రైల్వే గేట్ అవతల వైపు 08,09, 10,11,12,వార్డుల ప్రజలకు, పాదాచారులకు జారుడుబండగా మారిన దారితో ముందు నుయ్యి..వెనుక గొయ్యి ఇలా తయారైంది.రాత్రి సమయంలో ఆ దారి కనబడకుండా చీకటిమయం అవుతుంది.గేటు అవుతల నుండి,గేటు ఇవతలకు అనగా మెయిన్‌రోడ్డుకు వచ్చేందుకు పాదాచారులకు జారుడు బండవలె మారడంతో మహిళలు, చిన్నారులు,విద్యార్థులు,వృద్ధులు, పనుల కొరకు అటుగా నడిచే ప్రతి ఒక్కరికి అటు, ఇటు నడిచే సమయంలో తీవ్రస్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అనేకమంది వర్షాలు పడ్డ సమయంలో ఇతర సమయాలలో జారిపడి గాయాలపాలవుతున్నారు.మట్టి పోసి మరమ్మతులు చేసి, ముసలయ్యలకు ,ముసలవ్వలకు,పాదచారులకు ఇబ్బంది కలగకుండా అండర్ పాస్ నిర్మాణ పనుల కాంట్రాక్టర్‌తో మాట్లాడి ఈ పనులు చేయించాలని ఐదో వార్డు ప్రజలు ప్రజలు కోరుతున్నారు.

స్పాన్సర్‌షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

జిల్లా మహిళా ,శిశు వయోవృద్ధుల సంక్షేమ శాఖ యదాద్రి భువనగిరి జిల్లా స్పాన్సర్షిప్ రాష్ట్ర ప్రభుత్వ గైడ్ లైన్స్. ప్రకారంగా జిల్లా పరిధిలో ఉన్న కింది అర్హతలు కలిగిన బాల, బాలికల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా శిశు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి నర్సింహారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తల్లి దండ్రుల ను కోల్పోయి,తల్లిదండ్రులు ఇద్దరూ ప్రాణాంతక దీర్ఘకాలిక రోగులై(హెచ్ఐవీ) ఉండి ఆర్థికంగా లేని కుటుంబాలలోని తండ్రి/తల్లి చనిపోయి, తండ్రి/ తల్లి వదిలి వెళ్ళిపోయి/తల్లిదండ్రులు జైలులో శిక్ష అనుభవిస్తున్న వారి బాల బాలికలు రక్త సంబంధీకులు లేదా సమీపబంధువుల వద్ద ఉంటూ చదువు కొనసాగిస్తున్న వారు 13.03.2025 నుండి 15.03.2025 లోపు వారి పరిధిలో ఉన్న చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నందు సంప్రదించి దరఖాస్తులను అందజేయాలని సూచించారు. ఏదేని ప్రభుత్వ స్కీం ద్వారా ఆర్థిక సహాయం పొందుతున్నవారు, ప్రభుత్వ వసతి గృహాలు లేదా చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్‌లో చదివేవారు అనర్హులని పేర్కొన్నారు.పల్లెలో నివసిస్తున్న వారి తలసరి ఆదాయం రూ.72 వేలు , అదేవిధంగా పట్టణాలలో అయితే రూ.96 వేలకు ఆదాయం మించి ఉండరాదని తెలిపారు. పూర్తి వివరాలకు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

ఆలేరు నుండి వలిగొండకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు మాటూరి బాలరాజు

నవతెలంగాణ-మోటకొండూరు

మోటకొండూరు మండలకేంద్రంలో సికిందర్‌నగర్ దగ్గరలో ఉన్న పెద్ద వాగుపైన హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, ఆలేరు నుండి వలిగొండ పట్టణానికి మోట కొండూరు మీదుగా డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆలేరు పట్టణం నుండి మోటకొండూరు మండలకేంద్రం మీదుగా వలిగొండ పట్టణం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికను నెరవేర్చాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజుగౌడ్,జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మోటకొండూరు పట్టణ కేంద్రంలో పార్టీ ఆఫీసులో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం కొల్లూరు సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలకేంద్రంలో సికిందర్‌నగర్ దగ్గర పెద్దవాగుపై హైలెవెల్ నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. మోటకొండూరు మండలం ఏర్పడి సుమారు 9 ఏండ్లు దాటినా ఇప్పటికి సరైన రవాణా సౌకర్యాలు లేక ప్రజలు. వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.ఆలేరు నుండి కొన్ని గ్రామాలు బహదూరుపేట, మంతపురి, దిలావర్‌పూర్,మోటకొండూరు ,సికింద్రనగర్, కాటేపల్లి, పులిగిల్ల గ్రామాలకు వ్యాపార నిమిత్తం రైతులు ప్రజలు వెళ్తుంటారని, అనేకమంది ప్రమాద బారిన పడి చనిపోయారన్నారు. కాళ్ల, చేతులు విరిగాయన్నారు. డబల్ రోడ్డు వేయడం ద్వారా ప్రమాదాలు అరికట్టవచ్చన్నారు. ఇన్ని



సంస్థాన్‌నారాయణపురంలో..

గ్రామాలకు కూడలిగా ఉన్న ఈ మండలకేంద్రం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు.వర్షాకాలం వస్తే మోటకొండూరు పట్టణానికి రావాల్సిన అన్ని రహదారులలో అండర్ పాస్ బ్రిడ్జిలు ఉండడం వల్ల వరద నీటిప్రవాహానికి వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆలేరు నుండి మోటకొండూర్‌కు వస్తున్న క్రమంలో బహదూర్‌పేట మధ్యన రెండు బ్రిడ్జిలు వంగపల్లి నుండి మోటకొండూరు మధ్యన రెండు బ్రిడ్జిలకు నిధులు కేటాయించి హైలెవెల్ బ్రిడ్జిలుగా మారుస్తూ ఆలేరు నుండి వలిగొండ పట్టణానికి మోట కొండూరు మీదుగా డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించడంతో పనులను ప్రారంభించాలని కోరారు.మండల ప్రజల ప్రధాన సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు, రోడ్లు, రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు నూతన భవనాలను నిర్మించాలని కోరారు. మహాత్మ జ్యోతిరావు పూలే మహిళల గురుకుల పాఠశాలకు స్థలం కేటాయించి నూతన భవనం నిర్మించాలని.ప్రభుత్వానికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు వడ్డేబోయిన మహేందర్, మండల కమిటీ సభ్యులు కొల్లూరి రమేష్, చెరుకు అనిల్, వంగపల్లి సాయిలు, దూడల శ్రీనివాస్, సీహెచ్. రోమన్,మొగిలిపాక నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాల అందజేయాలి

చిమిర్యాలలో సీపీఐ(ఎం) పోరుబాట

సంస్థాన్‌నారాయణపురం: ప్రజా పలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలందరికీ ఆసరా పింఛన్లు,ఇండ్లు, ఇండ్ల స్థలాలు,రేషన్ కార్డులు ఇవ్వాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు తుమ్మల నర్సిరెడ్డి,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి. శ్రీనివాసచారి కోరారు.మండలంలోని చిమిర్యాల గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.చిమిర్యాల నుండి చౌటుప్పల్ వరకు గతంలో నడిపిన ఆర్టీసీ బస్సును పునర్‌ప్రారంభించాలన్నారు.చిమిర్యాల నుండి కోతులాపురం వరకు, చిమిర్యాల సురకంటిగూడెం నుంచి నారాయణపురం కంఠమహేశ్వర గుడి వరకు బీటీరోడ్డు నిర్మించాలన్నారు. ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పని చేస్తున్న కూలీలకు రోజుకు రూ.600లు ఇస్తూ



భూదాన్‌పోచంపల్లిలో..

సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలన్నారు.ఎస్సీ కాలనీలో అసంపూర్ణంగా ఉన్న సీసీరోడ్లు పూర్తి చేయాలన్నారు.ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాలన్నారు.అడుగంటిన భూగర్భజలాలతో ఎండి పోయిన వరి చేలకు ప్రభుత్వం వెంటనే రూ.25 వేల నష్టపరిహారం చెల్లించాలన్నారు.పలు డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు మల్లేపల్లి లలిత, మండల కమిటీ సభ్యులు సురివి కృష్ణమూర్తి,దవుల జంగయ్య,శాఖ కార్యదర్శి సురివి కిరణ్, ఆరుట్ల శంకరయ్య,కేసాని కృష్ణ, మండలోజు విశ్వనాథం,పెంబర్ల భిక్షమయ్య, మండల సువర్ణ,ఆరుట్ల సైదమ్మ,కేసాని ధనమ్మ, కేసాని రాములమ్మ,ఆరుట్ల యాదమ్మ, బత్తుల యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

వాగు చెరువు నుండి కాలువ ద్వారా మదీన చెరువును నింపాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

భువనగిరి కలెక్టరేట్ : భువనగిరి మండలం వడపర్తి గ్రామంలోని వాగు చెరువు నుండి కాలు ద్వారా మదీన చెరువును నింపి రైతాంగానికి సాగునీరు, పశువులకు మేకల తాగునీరు అందించాలని, ఎండిన వరి పంట ఎకరానికి రూ. 30 వేలు ఇచ్చి రైతులను, కౌలు రైతులను ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలో సీపీఐ(ఎం) శాఖ ఆధ్వర్యంలో ఎండిపోయిన మదీనాచెరువును, వరి పొలాలను రైతులతో కలిసి పరిశీలించి మాట్లాడారు.వడపర్తి గ్రామంలోని వాగు చెరువు నుండి కాలువ ద్వారా మదీన చెరువును నింపితే ఎండిపోయిన బోర్లలో నీళ్ల వచ్చి వరి పంట పొలాలకు ఉపయోగపడుతుందన్నారు.ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు తాగడానికి నీరు కూడా దొరుకుతుందన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణం ఆచెరువును నింపాలని, ఆవులకు మేకలకు నీళ తాగడానికి తొట్లను ఏర్పాటు చేయాలని కోరారు. చాలామంది రైతులు అప్పులు తెచ్చి సాగు చేస్తే బోరుబావులు ఎండిపోయి పెద్ద ఎత్తున పొలాలు ఎండిపోతున్నాయి దీనితో అన్నదాత పుట్టెడు దుఃఖంలో ఉన్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికీ కొందరికి రుణమాఫీగాక, రైతు భరోసా అందక ఇబ్బందులు పడుతుంటే మరోపక్క వరి పొలాలు ఎండి ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితులలో ఉన్నారని ఇప్పటికైనా ప్రభుత్వం రైతాంగానికి, కౌలు రైతులకు మేమున్నామని భరోసా కల్పించడానికి గ్రామాలలో అధికారులను పంపించి ఎండిపోయిన పంట పొలాలను పరిశీలన చేసి ఎకరానికి రూ.30 వేలిచ్చి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పాల్గొని మాట్లాడగా శాఖ కార్యదర్శి మోటే ఎల్లయ్య, సభ్యులు తోటకూరి గణేష్, తోటకూరి నాగరాజు తోపాటు రైతులు ఎర్రబోయిన అంజయ్య, ఎర్రబోయిన మల్లయ్య, ఎర్రబోయినఐలయ్య, వడ్లకొండ బాలరాజు, ఎర్రబోయిననర్సింహ, బండినర్సింహ, మూడుగుల అంజయ్య నాయినిబాలయ్య దుర్గం సురేష్, దుర్గం శ్రీశైలం, ఎర్రబోయిన కిష్టయ్య, ఎర్రబోయిన మల్లయ్య, బుచ్చాల రాజు, గోమారి బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

మెహర్‌నగర్ గ్రామానికి బస్, బ్రిడ్జి సౌకర్యం కల్పించాలి

భూదాన్‌పోచంపల్లి: భూదాన్ పోచంపల్లి మండలపరిధిలోని మెహర్‌నగర్ నుండి పోచంపల్లికి వచ్చే దారిలో బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమాన్ని మెహర్‌నగర్ గ్రామంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.గతంలో అకాల వర్షాల కారణంగా నీటి ప్రవాహం ఎక్కువగా రావడం వల్ల రోడ్డు మొత్తం కొట్టుకుపోయే గ్రామానికి వెళ్లేందుకు వీలు లేకుండా మూసీ వంతెన వద్ద రోడ్డు మొత్తం కొట్టుకుపోయిందని గ్రామ ప్రజలకు వెళ్లేందుకు చిన్నేరు మీదుగా గ్రామానికి వెళ్లేందుకు



మోటకొండూరులో..

వీలులేదన్నారు. దానివల్ల గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ సుమారు పది కిలోమీటర్లు తిరిగి గ్రామానికి వెళ్లాల్సి వస్తుందన్నారు.ప్రజలకు ఇబ్బందులు జరగకుండా వంతెన నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం తెలపగా తాత్కాలికమ్మతుల కోసం మట్టిని పోసి గత ప్రభుత్వం చేతులు దులుపుకున్న పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికీ వర్షం వస్తే నీటి ప్రవాహం ఎక్కువైతే గ్రామానికి వెళ్లకుండా ఇబ్బంది జరుగుతుందని, ఒక గ్రామానికి వెళ్లాలంటే 10 కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు జలాల్‌పురం గ్రామం నుండి మహానటి గ్రామం వరకు రోడ్డు మరమ్మత్తులు చేపట్టి వంతెన నిర్మాణాన్ని చేయాలని డిమాండ్ చేశారు.బస్సు సౌకర్యం కూడా కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, శాఖ కార్యదర్శి కోట అశోక్,నాయకులు కోట రమేశ్,బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి ,కోట భిక్షపతి,భూపాల్, నర్సింహ, రాములు, రైతులు పాల్గొన్నారు.



భువనగిరిలో..

పేదలకు ఇంటి స్థలాలిచ్చి ఇండ్ల నిర్మాణం చేయాలి

బీబీనగర్ : మండలంలోని రాయరావుపేట గ్రామంలో గల సర్వే నెంబర్ 178 లో పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇంట్లో నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా సర్వేనెంబర్ 178 లో పేదలకు కేటాయించిన భూమిని పరిశీలించారు, సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో ఇంటి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చినప్పటికీ ఇండ్ల నిర్మాణం చేపట్టలేదన్నారు. రాయరావుపేటలో ఇండ్లు లేని, స్థలం లేని ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు నివసిస్తున్నాయన్నారు.ఆయా కుటుంబాలకు ప్రభుత్వ భూమిలో స్థలాలు కేటాయించడంతో పాటు ఇండ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు రేసు రామచంద్రారెడ్డి ,నాయకులు పోరుబోతుల సత్యనారాయణ, మెట్టు వినోద్ కుమార్, రంగ చితంకుమార్, గద్దెరాజు, యాదగిరి, ముసిరిగాని యాదయ్య,ఎరుకల అంజయ్య, పాండాల సాదం, గాడి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ వాటర్‌ను తొలగించాలి

మండలంలో జమిలపేట గ్రామం బంధం వద్ద మంచినీటి బోరు చుట్టూ ఏర్పడిన డ్రైనేజీ వాటర్ ను వెంటనే తొలగించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) పోరుబాట యాత్రలో భాగంగా జమిలపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డికి వినతిపత్రం అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంధం దగ్గర డ్రైనేజ్ నీరు వదలడంతో రోడ్డు అడ్డం ఉండి మంచినీటి బోరు చుట్టూ డ్రయినేజీ వాటర్ చేరి చిన్నపాటి నీటి గుంతలాగా మారి పోయిందన్నారు..దీంతో అక్కడ ఉన్న మంచినీరు కలుషితమై ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారనిత ఎలిపారు.రాయరావుపేట పోయే మార్గంలో రోడ్డు గుంతల



బీబీనగర్‌లో..

మయం కావడంతో వాహనదారులు అనేక అవస్థలు పడుతున్నారని వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు రామచంద్రారెడ్డి, నాయకులు సంజీవ,బార్ల సుధాకర్‌రెడ్డి, రాజ్యలక్ష్మి , నయిమ్, తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం అన్నసంతర్పణను దేవాలయ కమిటీ చైర్మెన్, కార్యవర్గం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మెన్ మొరిగాడి వెంకటేష్, భక్తులు పత్తి వెంకటేష్, సీసా ప్రవీణ్‌కుమార్, బండ శ్రీనువాసు,ఆలేటి అజయ్, బోడపట్ల రాజశేఖర్,కే.కుమారస్వామి, చిన్నంరాజు, బోడపట్ల సిద్దులు, ఎర్రం నరసింహారెడ్డి, పుప్పాల నవీన్, ఎలుగలసాయి, బోడపట్ల రాజు, విష్ణువర్ధన్,రాజీవ్, పాల్గొన్నారు.

ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌కు రూ.5000 జరిమానా

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం చల్లూరు గ్రామ రెవెన్యూపరిధిలోని వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ యజమాని లింగంకు రూ.5000 రూపాయల జరిమానా విధించినట్టు రెవెన్యూ అధికారులు తెలిపారు. రైతుల సహకారంతో పోలీసులు ట్రాక్టర్‌ను పట్టుకోగా జరిమానా వేశారన్నారు.

పశువుల సంత వేలం రూ.91 లక్షలు

నవతెలంగాణ-బీబీనగర్

మండలంలోని కొండమడుగు గ్రామంలో పశువుల సంత వేలంలో ఈ ఆర్థిక సంవత్సరానికి 91 లక్షలా 18వేల రూపాయలతో అదే గ్రామానికి చెందిన బీరప్ప పశువుల సంతను దక్కించుకున్నాడు. సైకిల్ స్టాండ్‌ను ఐదు లక్షలా 91000 రూపాయలకు దక్కించుకున్నట్లు గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపీఓ మాజిద్ తెలిపారు.

మహిళలకు కల్పించిన హక్కుల అమలు కోసం ఉద్యమించాలి

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరి

రాజ్యాంగపరంగా మహిళలకు కల్పించిన హక్కుల అమలు కోసం ఉద్యమించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అన్నారు.బుధవారం ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఐద్వా ఫౌండేషన్ డే సందర్భంగా హౌసింగ్‌బోర్డ్ కాలనీలో ఆమె జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.ఐద్వా ప్రజాస్వామ్యం, సమానత్వం, స్త్రీ విముక్తి నినాదాలుగా అప్పటినుంచి పని చేస్తూ వచ్చిందన్నారు.దేశవ్యాప్తంగా పట్టణాలు,గ్రామాల్లోనూ ఉన్న సాధారణ మహిళల్ని సమీకరించి మహిళల సమస్యల పరిష్కారం కోసం ఒక బలమైన మహిళ ఉద్యమాన్ని నిర్మించడం కర్తవ్యంగా పెట్టుకుందన్నారు. స్త్రీ పురుషుల అసమానత్వాన్ని తొలగించడం కోసం, అట్లాగే ప్రజాస్వామ్యం సమాన హక్కుల కోసం సమాజంలో ఉన్న అన్ని రకాల అనిచివేతలని తొలగించడం కోసం ఈ సంఘం పనిచేస్తుందన్నారు.చట్టపరంగా, రాజ్యాంగపరంగా స్త్రీలకు కల్పించిన హక్కులను అమలు జరిపించడం కోసం మనం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.వరకట్నం, బాల్య వివాహాలు, బహుభార్యత్వం వంటి దురాచారాలను



రూపుమాపడం కోసం పనిచేయాలని, అంటరానితత్వం, కులతత్వం, మూఢనమ్మకాలు వంటి వాటి నుంచి మహిళలుగా, రైతులుగా, వ్యవసాయ కార్మికులుగా ఉన్నారని కాబట్టి వ్యవసాయ కార్మికుల రైతుల హక్కుల కోసం ఉద్యమాలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి, జిల్లా కమిటీ సభ్యురాలు మాయరాని, టౌన్ కమిటీ సభ్యురాలు అంబటిలలిత, సునీత, మంజుల, పావని, అలివేలు, లక్ష్మి అంజలి పాల్గొన్నారు.

జిల్లా స్థాయి యువ ఉత్సవ్ పోస్టరావిష్కరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో ఆలేరు మండలకేంద్రంలో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో బుధవారం యువతకు దేశభక్తి స్ఫూర్తిని, భారత స్వాతంత్ర్య పోరాటం విలువలను పునరుజ్జీవింపజేయుటకై వికసిత్ భారత్ ఏ2047 లక్ష్యంగా, జిల్లా స్థాయి యువ ఉత్సవ్ అను కార్యక్రమం మార్చి నెల 22 న శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో జిల్లాస్థాయి యువ ఉత్సవ్ విజయవంతం చేయాలని కోరుతు, కళాశాల ప్రిన్సిపాల్ అనుప నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వికసిత్ భారత్ ఏ2047 ఉద్దేశించి ,యువ కళాకారులు, రచయితలు, ఫోటోగ్రాఫర్‌లు, వక్తలు, సాంప్రదాయ కళాకారులు తమ ప్రతిభను వ్యక్తీకరించడానికి ఇది ఒక అమూల్యమైన అవకాశమని తెలిపారు. ప్రతి ఈవెంట్‌కు మొదటి, ద్వితీయ , తృతీయ నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు ఉంటాయని తెలిపారు. పెయింటింగ్, వ్యాస రచన, మొబైల్ ఫొటోగ్రఫీ , డిక్లమేషన్(వక్తృత్వ), కల్చరల్ ఫెస్టివల్- గ్రూప్ ఈవెంట్స్, సైన్స్ మేళ పోటీలు నిర్వహించడం జరుతుందని పేర్కొన్నారు. యాదాద్రి జిల్లా లో 15 నుండి 29 ఏండ్లు గల యువత భాగస్వామ్యం కావాలని కోరారు. మరిన్ని వివరాలకు 9052798602 నెంబర్ను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి ప్రవీణ్‌సింగ్, ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు పూలనాగయ్య, కొండ నాయక్, బాల లక్ష్మి, వెంకటేష్, అనూష, పద్మారావు, గోపి, శ్రీనివాస్ పాల్గొన్నారు.





రైతులకు రుణమార్పుపై ఆర్బీఐ సూచనలు పాటించాలి

నవతెలంగాణ-భువనగిరి

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి కార్యదర్శి వి.మాధవిలత, లీడ్ బ్యాంక్ మేనేజర్, కెనరా బ్యాంక్, యూబీఐ, సెంట్రల్ బ్యాంక్, ఎస్‌బీఐ, ఏపీజీవీబీ, టీజీజీ బ్యాంక్, కోఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్స్ ,జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్‌లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు లాభదాయకమైన డెట్ స్వాపింగ్ అనగా రుణమార్పు, తక్కువ వడ్డీ సదుపాయం వాటిపై ఆర్‌బీఐ ఇచ్చిన మార్గదర్శకాలపై సమావేశంలో పాల్గొన్న అధికారులతో చర్చించారు. రైతులకు బ్యాంక్, వ్యవసాయ శాఖ సంయుక్త సమన్వయంతో రైతులకు అవగాహనా సదస్సులు నిర్వహించాలని కోరారు.భువనగిరి, రామన్నపేట, రాజాపేటలోని రైతువేదికలలో వ్యవసాయ న్యాయ సేవ శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ శిబిరాల ద్వారా న్యాయ సహాయం, సలహాలు న్యాయ సేవ సంస్థల ద్వారా అందిస్తామని తెలిపారు.



చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-చౌటుప్పల్

బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ు తాటి రామచంద్రం జ్ఞాపకార్థం, తాటి రామచంద్రం సేవా సమితి చైర్మెన్ తాటి వెంకటేశం సహకారంతో రాజీవ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు చెరుకు లింగస్వామిగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణకేంద్రంలోని బస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని తాటి వెంకటేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాశం సంజయ్‌బాబు, తిరుపతి రవీందర్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహగౌడ్, మొగుదాలరమేశ్‌గౌడ్, బొడిగె బాలకృష్ణ, ఎస్‌కె.జానీబాబు, చామకూర యాదయ్య, రాజయ్య, ఊదరి నర్సింహా, పందుల రాజేశ్, ఊదరి యాదయ్య, దయాకర్‌రెడ్డి, ముత్యాల గణేశ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | మార్చి 13, 2025 | www.navatelangana.com

చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా దోటి నారాయణ




నవతెలంగాణ-చండూరు

చండూరు మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గాన్ని 18 మంది సభ్యులతో రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. మునుగోడు మండలం పులిపల్పుల(బిరెల్లిగూడెం) గ్రామానికి చెందిన దోటి నారాయణ ను చైర్మెన్ గా, చండూరు మండలం శిర్దేపల్లి గ్రామానికి చెందిన పోలు వెంకట్‌రెడ్డిని వైస్ చైర్మెన్ ప్రకటించారు. వీరితో పాటు పాలక మండలి సభ్యులుగా భూతరాజు అంజనేయులు, తలారి నర్సింహ్మా మొదుగు బాల్ రెడ్డి, లోదె రవిగౌడ్, మెగావత్ బిచ్చనాయక్,ఉప్పరబోయిన నర్సింహ్మకుంభం చెన్నారెడ్డి, నల్లపురాజు రామలింగయ్య, బొమ్మరగోని మంగమ్మ, షేక్ అహ్మద్, కర్నాటి నారాయణ, ఇడికూడ దామెదర్, చైర్మెన్ పిఎసిఎస్ గుజ్జ,నల్లగొండ జిల్లా వ్యవసాయ అధికారి,చండూరు వ్యవసాయ అధికారి,చండూర్ మున్సిపాలిటీ కమీషనర్ లను ప్రకటించారు. వీళ్ల ఈ పదవిలో రెండు సంవత్సరాలుగా కొనసాగున్నారు.

సాగర్ సందర్శించిన విదేశీ మీడియా ప్రతినిధులు



నవతెలంగాణ-నాగర్జునసాగర్

నాగార్జున సాగర్‌ను బుధవారం పలు దేశాల మీడియాప్రతినిధులు సందర్శించారు. హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో భారతీయ సాంకేతిక ఆర్థిక సహకారం కార్యక్రమంలో భాగంగా మన దేశాలకు చెందిన జర్నలిస్టులు ,మీడియాప్రతినిధులు మీడియా మేనేజ్మెంట్ కార్యక్రమం కింద పొందుతున్నారు. శిక్షణలో భాగంగా బుధవారం నాగార్జునసాగర్‌ను సందర్శించారు. నేపాల్ ,శ్రీలంక, గుయానా ,తాంజినియా, సూరి నేమ్ దేశాలకు చెందిన 28 మంది మీడియా ప్రతినిధులు బుద్ధవనం సందర్శించిన అనంతరం నాగర్జునకొండ మ్యూజియాన్ని, నాగార్జునసాగర్ ప్రధాన డ్యాములను సందర్శించారు. వీరితోపాటు మర్రి చెన్నారెడ్డి మానవ మండల అభివృద్ధి సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్, ప్రొటోకాల్ ఆర్‌ఐ దండా శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

కొరటికల్, శిర్దపల్లి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి

- కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగానే నత్త నడకగా సాగుతున్న రోడ్డు పనులు
- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు

కొరటికల్,శిర్దపల్లి రోడ్డు నిర్మాణ పనులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగానే ఈ రోడ్డు పనులు నత్త నడకగా సాగుతున్నాయని, ఈ రోడ్డును త్వరగా పూర్తి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. బుధవారం


మునుగోడులో..

చండూరు మండల పరిధిలోని శిర్దపల్లి గ్రామంలో ప్రజా సమస్యలపై ప్రజా పోరుబాట కార్యక్రమంలో భాగంగా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డును రెండుసార్లు శంకుస్థాపన చేసి రోడ్డు మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయకపోవడంతో ప్రజలు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో డ్రెయినేజీ సమస్యఉందని, ఈ గ్రామానికి బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు తమ ఆవేదనను వెలిబుచ్చారు. గ్రామానికి చుట్టుపక్కల ప్రాంతాలైన సోలిపురం, తాస్కానిగూడెం, బోడంగిపర్తి, దుబ్బకాల్వ, ఈ గ్రామాలకు బీటీ రోడ్డును త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ గ్రామంలో సుమారుగా పింఛన్ల కోసం60 మంది, రేషన్ కార్డుల కోసం120 మంది, ఇందిరమ్మ ఇండ్ల కోసం 120 మందిదరఖాస్తు చేసుకున్నట్లు,ఇందులో భూమిలేని నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అదే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొరటికల్,శిర్దపల్లి, తాస్కాని గూడెం రోడ్డు మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలని, ప్రజలు ప్రభుత్వానికి పెట్టుకున్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య,వెంకటేశం,ఈరటి వెంకటయ్య, బల్లెం స్వామి, గ్రామ ప్రజలురామ్‌రెడ్డి, చంద్రారెడ్డి, లింగస్వామి, రామస్వామి, నిర్మల, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : మండలంలోనే రెండో స్థానంలో అత్యధిక జనాభా కలిగిన కొరటికల్ గ్రామ ప్రజలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మండల శ్రీశైలం అన్నారు . బుధవారం కరోనా కంటే ముందు నల్గొండ డిపో నుండి కొరటికల్ కు వచ్చే బస్సును పునర్ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. నల్గొండ డిపో నుండి కొరటికల్ మీదుగా శిర్ధపల్లి, చండూరు వరకు నూతన బస్సును ఏర్పాటు చేయాలని కోరారు. లేనిపక్షంలో గ్రామ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మందుల బిక్షమయ్య, పి .లక్ష్మయ్య, బి. యాదయ్య, మందుల అంజయ్య, టి. యాదయ్య, బి .సైదులు, వెంకన్న ,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ నిర్మించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలి

చిట్యాల:వనిపాకల గ్రామంలో నెలకొన్న డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించి,పేద ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. మండలంలోని వనిపాకల, ఆరెగూడెం గ్రామాలలో బుధవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో జరిపే పోరు బాట కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.మురుగు నీళ్ళు వెళ్ళడానికి తగిన స్థలం లేక, వ్యవసాయ భూముల


చండూరులో..

రైతులు వారి పొలంలోకి మురుగు నీరు వెళ్లనీయకుండా అడ్డు చెప్పడంతో రెండు, మూడు సంవత్సరాలుగా ఎక్కడ ఉన్నా నీరు అక్కడే నిలిచి, దుర్గంధం, దుర్వాసన వస్తున్నా, పట్టించుకొనేనాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు గుడిసె లక్ష్మీనారాయణ, కార్యదర్శి గునగంటి కృష్ణయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు మేడి నర్సింహా, వెంకన్న,సంజీవ, నడింపల్లి సత్తయ్య,సహదేవ్, ఉపేందర్,యాదయ్య, రాంబాబు, లక్ష్మి, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆరెగూడెం లో....

అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు.సకాలంలో బ్యాంకు అధికారులు చెప్పినట్లు అప్పులు సకాలంలో చెల్లించినా రైతులకు రుణ మాఫీ చేయాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు లడే రాములు,లడే శ్రీను,మురాల అంజయ్య,సాపిడి


చిట్యాలలో...

ఆంజనేయులు,భాగాల సోమయ్య పాకాల మురళి తదితరులు పాల్గొన్నారు.

జుక్షియో టెక్నాలజీ సంస్థలో తొలగించిన ..

750 మంది ఉద్యోగులను వెంటనే విధులలోకి తీసుకోవాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి టౌన్‌లో జుక్షియో టెక్నాలజీ ఇన్నోవేషన్ ప్రయివేట్ లిమిటెడ్ (సేవలు ఎస్టేట్) సంస్థలో తొలగించిన 750 మంది ఉద్యోగులను వెంటనే విధులలోకి తీసుకోవాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ డిమాండ్ చేశారు.గురువారం సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశం భువనగిరి టౌన్‌లోని స్థానిక జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అధ్యక్షతన నిర్వహించారు.అనంతరం సీఐటీయూ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సరడైరీని సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భూపాల్ మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో సుమారు 900 మంది ఐటీఉద్యోగులతో కొనసాగుతున్న సంస్థ ఒకేసారి కనీస ముందస్తు నోటీస్ లేకుండా 750 మంది ఉద్యోగులను తొలగించడం చట్ట విరుద్ధమన్నారు. తక్షణమే తొలగించబడిన వారిని విధుల్లోకి తీసుకోవాలని చట్టం ప్రకారం వారికి రావాల్సిన బెనిఫిట్స్‌ను వెంటనే అందజేయాలనికోరారు.లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.తెలంగాణ ఏర్పడిన నుండి కనీస వేతనాల జీఓలను గత బీఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నేటికి విడుదల చేయలేదన్నారు.73 షెడ్యూల్ పరిశ్రమలో పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచుతూ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ పరిధిలో పనిచేస్తున్న కోటీ 20 లక్షల మందికి ఈజీఓలు వర్తిస్తాయని తెలియజేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం , జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా, గొరిగే సోములు, జిల్లా సహాయకార్యదర్శి మాయకృష్ణ,జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, పైళ్ల గణపతిరెడ్డి, పొట్ట యాదమ్మ, పోతరాజ్ జహంగీర్,బత్తులదాసు, పుప్పాలగణేష్, కందాడి దేవేందర్‌రెడ్డి,కూరెళ్ల నర్సింహ, గడ్డం వెంకటేశం పాల్గొన్నారు.

మహిళలు ఎదిగితేనే సమాజాభివృద్ధి

- అదనపు కలెక్టర్ గంగాధర్

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు అన్ని రంగాల్లో ముందుందని, మహిళా సాధికారతకు తోడ్పడాలని స్థానికసంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు.బుధవారం రోజు కలెక్టరేట్ సమావేశం మందిరంలో స్త్రీ, శిశు సంక్షేమ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి మహిళా దినోత్సవాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు విద్య, ఉపాధి రంగాల్లో లింగ సమానత్వం, మహిళా సాధికారత, సాధించాలన్నారు.మహిళల హక్కులను కాపాడడం సామాజిక, సాంకేతిక రంగాల్లో పురోగతిని ప్రోత్సహించాలని, విద్య, ఉపాధి భద్రత వంటి రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుంటారన్నారు. ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక స్వావలంబన, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.జిల్లా గ్రంథాలయ చైర్మెన్ అవేజ్ చిస్తీ మాట్లాడుతూ అమ్మను పూజించాలి, భార్యను గౌరవించాలన్నారు. ఉపన్యాసాలు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ప్రదర్శన, మహిళ ఉత్తమ ఉద్యోగులకు బహుమతుల ప్రదానం తదితర కార్యక్రమాలు



నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు, సఖీ కేంద్రం నిర్వాహకురాలు ప్రమీల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, జిల్లా పౌర సంబంధాల అధికారి అరుంధతి, జిల్లా ట్రెజరీ అధికారిణి సంపూర్ణ, జిల్లా ఉపాధి కల్పనాధికారి సాహితీ, సీడీపీఓలుజ్యోత్స్న, శైలజ,స్వరాజ్యం, రమా, శశికళ, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది,మహిళా సాధికారత టీం, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

కుల దురహంకారులకు కనువిప్పు

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి

నవతెలంగాణ-మునగాల

ప్రణయ్ హత్య కేసులో కోర్టు తీర్పుతో కుల దురహంకారులకు కనువిప్పు కలగాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. బుధవారం మునగాలలో విలేకరులతో మాట్లాడారు. అమృతను కులాంతర వివాహం చే సుకున్నాడనే కక్షతో పెరుమాళ్ళ ప్రణయ్ అనే దళిత యువకుడిని అత్యంత కిరాతకంగా హత్య చేయటం దారణమన్నారు. అమృత తండ్రి మారుతీరావు 2020లో ఆత్మహత్య చేసుకున్నాడని మిగిలిన ఏడుగురు నిందితులలో ఏ2 శర్మకు ఉరి శిక్ష



వేయటం హర్షనీయమన్నారు. మరో ఆరుగురికి జీవిత ఖైదు విధించిన కోర్టు తీర్పును కేవీపీఎస్ సంపూర్ణంగా స్వాగతిస్తుందన్నారు. ఈ తీర్పు తర్వాత ప్రణయ్ కుటుంబానికి అమృత బాలస్వామికి పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని కోరారు. రాష్ట్రంలో 128 కుల దురహంకార హత్యలు జరిగాయన్నారు. నల్గొండ జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పు మిగిలిన చోట జరిగిన కుల దురహంకారులకు కనువిప్పు కలగాలన్నారు. కుల దురహంకారులను పౌర సమాజం ప్రజా సంఘాలు రాజకీయ పార్టీ లు తీవ్రంగా ఖండించాలన్నారు. రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా చూడాలని ఆయన కోరారు. ఇటీవల సూర్యా పేట జిల్లా కేంద్రంలో వడ్లకొండ కృష్ణ అలియాస్ మాలబంటి ఇదే తరహాలో హత్య చేశారని గుర్తు చే శారు.కృష్ణను హత్య చేసిన నింది తులకు ప్రణయ్ హత్య కేసు తీర్పు లాగానే ఫాస్ట్ ట్రాక్కోర్టు ద్వారా విచారణ జరిపి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సై దులు, మండల నాయకులు సోమ పంగు నర్సయ్య, సూర్యతేజ పాల్గొన్నారు.

బుద్ధవనం సందర్శించిన ఎస్టీ, ఎస్సీ కమిషన్ చైర్మెన్



నవతెలంగాణ-నాగార్జునసాగర్

అంతర్జాతీయ పర్యాట కేంద్రం నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని బుధవారం తెలంగాణ రాష్ట్ర ఎస్టీ ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సందర్శించారు. మంగళవారం నాడు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఆయన రాత్రికి నాగార్జునసాగర్‌కి చేరుకున్నారు. సాగర్ సందర్శనలో భాగంగా లాంచీలో సాగర్ జలాశయంలో పర్యటించిన అనంతరం, నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్‌ను, ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం బుద్ధవనం చేరుకున్న చైర్మన్ బృందానికి బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు స్వాగతం పలికారు. అనంతరం బుద్ధ చరిత వనములోని బుద్ధుని పాదాల వద్ద వందనం సమర్పించారు. ఆ తర్వాత బుద్ధ చరిత వనం, ధ్యానవనం, స్వపవనం, మహాసుపాన్ని వీక్షించారు. మహా స్థూపం లోని లోని ధ్యాన మందిరంలో కొద్దిసేపు గడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధ వనం మహా అద్భుతంగా ఉందని ప్రతి ఒక్కరూ సందర్శించాల్సిన ప్రదేశం అన్నారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధవనం విశేషాలను వివరించారు. వీరితోపాటు ఎస్టీ, ఎస్సీ కమిషన్ సభ్యులు కుసురం నీలాదేవి ,రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ ,శంకర్ నల్గొండ జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ పిడి కోటేశ్వరరావు, స్థానిక ఎస్ఐ సంపత్ గౌడ్, ప్రోటోకాల్ ఆర్ ఐ దండా శ్రీనివాసరెడ్డి, నిరంజన్ తదితరులు ఉన్నారు.



చండూరు సీఐగా ఆదిరెడ్డి

నవతెలంగాణ-చండూరు

చండూర్ సీఐగా ఆదిరెడ్డి బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన హైదరాబాద్ ఐడిఆఫీస్, ఈఆర్ నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు.ఇక్కడ సీఐ వెంకటయ్య రెండేండ్లుగా నిధులు నిర్వహించి బదిలీపై హైదరాబాద్ ఐడి ఆఫీస్ ఈఆర్‌కు బదిలీపై వెళ్లారు. మునుగోడు, చండూరు, కనగల్ మండలాలకు సంబంధించిన సమస్యలు ఉన్న తనవంతుగా పరిష్కారం చేస్తానని తెలిపారు.శాంతిభద్ర విషయంలో రాజీపడేది లేదన్నారు.

టీబీ రోగులు పోషకాహారం తీసుకోవాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

పోషకాహారం లోపం వల్ల టీబీ వస్తుంది కాబట్టి పోషకాలతో కూడిన ఆహారం, మందులు తప్పనిసరిగా ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డియమ్‌హెచ్‌ఓ కోటాచలంతో కలిసి టీబీ రోగులకి ఫుడ్ బాస్కెట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టీబి రోగుల కొరకు ప్రధాన మంత్రి టిబిముక్త భారత్ అభియాన్ (పియమ్ టిబి యమ్‌బిఎ) పథకం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించటం జరిగిందని టీబితో ఇబ్బంది పడే వారు తప్పనిసరిగా 6 నెలల పాటు టాబ్లెట్స్ వాడాలని మధ్యలో టాబ్లెట్స్ వాడకపోతే జబ్బు తగ్గదని సూచించారు. నిక్షయ్ శివిర్ ద్వారా టిబి రోగులకి అవగాహన, స్క్రీనింగ్ చేయుటకుగాను డిసెంబర్ 17 నుండి మార్చి 17 వరకు 100 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 155 క్యాంప్‌లు నిర్వహించామని, ఇంకా 20 క్యాంప్‌లు మార్చి 17 లోపు పూర్తి చేస్తామని



తెలిపారు. టీబీ రోగులకి సహాయం చేసేందుకు ఫార్మా కంపెనీలు, ఇండస్ట్రీస్ వారు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వారికి సహాయం చేసేందుకు నిక్షయ్ మిత్రగా ఉండాలని తెలిపారు. జిల్లాలో 913 మందికి ప్రస్తుతం చికిత్స జరుగుతుందని అందరికి మార్చి నెలకి ఒక కేజీ కందిపప్పు, అర కేజీ ఆయిల్, కేజీ పల్లీలు, 3 కేజీల బియ్యం, 30 గుడ్లుతో కూడిన ఫుడ్ బాస్కెట్‌ని కలెక్టర్ నిక్షయ్ మిత్రగా సొంతంగా టిబి రోగులకి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డియమ్‌హెచ్‌ఓ మనోరమ, ప్రోగ్రాం అధికారిణి నాజీయా, పల్మానాలజిస్ట్ వెంకట పాపిరెడ్డి, డాక్టర్ రమ్య, డాక్టర్ హరి ప్రసాద్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పరిమితికి మించితే కఠిన చర్యలు

నవతెలంగాణ-మునగాల

ఆటోలో పరిమితికి మించి ప్రయాణికుల్ని ఎక్కిస్తే చట్ట పరమైన చర్యలు తీసు కుంటామని ఎస్ఐ బి.ప్రవీణ్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం పరిమితి మించి కూలీలను తీసుకువెళ్తున్న ఐదు ఆటోలను మునగాల సమీపంలో పట్టుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం ఆటోలకు నిబంధనల ప్రకారం జరిమానా విధించారు. ఏఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, ప్రొఫెషన్ ఎస్ఐ గోపాల్ రెడ్డితో కలిసి ఆటో డ్రైవర్లకు కూలీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోచోదకులు డ్రైవింగ్ సీట్ కిరువైపులా కూలీలను కూర్చోబెట్టు కోవటంగాని, పరిమితికి మించి కూలీలు ఎక్కించుకున్న చర్యలు తప్పవన్నారు. ఆటో చోదకుడు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ , ఆర్‌సి పొల్యూషన్ క్లియరెన్స్ ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శివ కోటేశ్వరరావు, రవి పాల్గొన్నారు.

'కోదాడ పశువుల సంత అభివృద్ధికి కృషి'

నవతెలంగాణ-కోదాడ టౌన్

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల సహకారంతో కోదాడ పశువుల సంతకు పూర్వవైభవం తెస్తామని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. బుధవారం కోదాడ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం నిర్వహించి మాట్లాడారు. మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి సూచనతో సంత అభివృద్ధి కోసం మిర్యాలగూడెం, సూర్యాపేట, నేరేడుచర్ల సంతలను పరిశీలించి వచ్చినట్లు పేర్కొన్నారు. అక్కడ సంతలలో జరుగుతున్న తీరును ఇక్కడ అనుసరించాల్సిన కార్యక్రమాలను గురించి చర్చించారు. రైతుల సౌకర్యం కోసం శని, ఆదివారాలతో పాటు ఇక ప్రతి గురువారం గొర్రెల సంత ఉంటుందని వ్యాపారస్తులు ఉపయోగిం చుకోవాలని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో మాదిరిగా కోదాడ పశువుల సంత మళ్లీ రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపటానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని చైర్ పర్సన్ కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షేక్ బషీర్, సెక్రటరీ రాహుల్, డైరెక్టర్లు. వీరబాబు, సూర్యం, మల్లు వెంకటరెడ్డి, శ్రీను, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అమర్సింగ్, మణెమ్మ, అభిరామ్, నర్సిరెడ్డి, సెక్రటరీ అశోక్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాదేమో అనే మనోవేదనతో వెంకటేశం మృతి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు రాదేమోనన్న మనోవేదనకు గురై గుండెపోటుతో వ్యక్తి మృతిచెందిన సంఘటన నల్లగొండ పట్టణంలోని చర్లపల్లిలో బుధవారం మృతిచెందారు. వివరాల్లోకి వెళితే.. నల్గొండ పట్టణంలోని 15వ వార్డు చర్లపల్లి కి చెందిన లాటరీలో ఎంపికైన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు దేవులపల్లి లక్ష్మి భర్త వెంకటేశం ఇల్లు రాదేమో అనే మనోవేదనకు గురయ్యాడు. దేవులపల్లి వెంకటేశం కుటుంబ సభ్యులు ఈ నెల 10న ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర జరిగిన ధర్నాలో పాల్గొన్నారు. 2023లో ఇతనికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అయింది. ఆయనకు ప్రస్తుతం ఇల్లు లేక తన కూతురి ఇంట్లో భార్యాభర్తలు నివాసముంటున్నారు .డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వస్తదా రాదా అని మనోవేదనతో. బుధవారం 1:30 గంటల సమయం ఛాతి లో నొప్పి లేస్తుందని కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు యండి సలీమ్, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పోరాట సాధన కమిటీ కన్వీనర్ అవుట రవీందర్ చర్లపల్లి కి వెళ్లి వాళ్ళ కుటుంబ సభ్యులు పరామర్శించారు. వెంకటేశం భౌతికకాయానికి పూలమాల వేసే నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు స్వాధీనపరచకపోవడంతో అనేకమంది తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు . ప్రభుత్వం వెంటనే లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ప్రోసిడింగ్ ఆర్డర్స్ ఇచ్చి స్వాధీన పరచి ఇలాంటి మరణాలు జరగకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కమిటీ సభ్యులు పీన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, డబుల్ బెడ్ రూమ్ సాధన కమిటీ సభ్యులు గంజి రాజేష్. కుమారుడు ఉపేందర్,భార్య లక్ష్మీ పిష్క శ్యామ్, గంజి రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

నెర్రెలు బారిన వరి చేలు

- పక్కనే చెరువు ఉన్నా గుక్కెడు నీరు కరువు
- అప్పుల్లో అన్నదాత

నవతెలంగాణ-మోటకొండూరు

ఆరుగాలం శ్రమించి అందరికీ అన్నం పెట్టే అన్నదాత బతుకు అప్పుల్లో కూరుకుపోయి చేతికి అందొచ్చే సమయానికి వరి పంటకు నీరు అందక నెర్రలు వారి రైతు కంట కన్నీరే మిగిలింది.యాసంగి పంటకు చెరువుల్లో నీరుందని పొద్దంతా పనిగట్టుకొని పంట సాగు చేస్తే చివరికి నీరు అడుగంటడంతో పంటలు ఎండిపోతున్నాయి.అప్పులు చేసి బోర్లు వేస్తే భూగర్భజలాలు అడుగంటి పోయి బోర్లు సైతం గుక్కెడు నీరందని ప రిస్థితి.రూ.వేలు పెట్టుబడి పెట్టి వరి నాటు వేస్తే పొట్టకొచ్చే దశలో వరి చేను ఉష్ణోగ్రత తాకిడికి పొలాలు ఎండిపోతున్నాయి. పంటలు సాగు చేసి రెండు నెలలు దాటినా అనావృష్టికి గురవుతున్నారు.వరిపైరంతా ఎండిపోతుంది.

మండలవ్యాప్తంగా రైతులు 11970 ఎకరాల్లో వరి సాగు చేశారు.దిలావర్‌పూర్ గ్రామంలో చెరువు పక్కనే ఉన్న వరి పంటకు నీరు అందక ఎండిపోయి పశువుల మేతగా గడ్డిని మేపుతున్నారు.కొన్ని గ్రామాల్లో బోర్లు వేసి నీరు రాకపోవడంతో రైతు అప్పుల పాలై కంటనీరు పెట్టిన సందర్భాలు ఉన్నాయి.ఇక్కుర్తి గ్రామంలో పాత బావులను పూడిక తీసి రూ.లక్షలు వెచ్చిస్తే చుక్క నీరు రావడం లేదు.భూ గర్భ జలాలు ఎంత మేరకు అడుగంటి పోయాయో అంతు చిక్కడం లేదు.మరికొన్ని గ్రామాల్లో గొర్ల జీవాలకు వరి పంటను మేతగా అమ్ముకుంటుండగా మరో గ్రామంలో ట్యాంకర్ సహాయంతో పంటకు నీరు పెడుతూ వేల రూపాయలు ట్యాంకర్‌కు ఖర్చు పెడుతున్నారు. నీరే జీవకోటికి ప్రాణాధారం లాంటిది. నీటి కోసం అన్నదాతల కష్టాలు వర్ణనాతీతం వేసవి కాలం ముదరక ముందే ఇలా ఉంటే రాను రాను ప్రజలకు నీటి కష్టాలు వాటిల్లే ప్రమాదం లేకపోలేదు

ఐదెకరాల్లో వరి పంట ఎండిపోయింది
ఉపేందర్-ఇక్కుర్తి గ్రామం

నాకున్న 9 ఎకరాల భూమిలో వరిపంట సాగు చేశారు. ప్రస్తుతం 4 ఎకరాలు మాత్రమే పారుతుంది.5 ఎకరాలు ఎండిపోవడంతో ఏమి చేయాలో దిక్కు తోచని స్థితి. బావిలో నీరు ఊట వస్తుందేమోనని రెండు నెలల నుండి క్రేన్ సహాయంతో 19 గజాల చొప్పున రోజుకు రూ.9000 ఇప్పటి వరకూ మొత్తం రూ.3.50 లక్షల వరకు ఖర్చు చేశా.అయినా నీరు రాలేదు.ఎండిన చేనును చూస్తే కంటనీరు వస్తోంది.



రెండు బోర్లేసినా చుక్క నీరు రాలేదు
చొప్పరి నర్సయ్య-దిలావర్ పూర్ గ్రామం

నేను రెండున్నర ఎకరాల్లో వరి సాగు చేశారు.ఇప్పటివరకు రూ.70వేల వరకు పెట్టుబడి పెట్టా.పక్కనే చెరువు ఉండడంతో పొలం పారుతుంది. గతంలో కూడా వరిసాగు మొత్తం పారింది. ఈ ఏడు పారకపోవడంతో రెండు బోర్లు వేసినా అందుకుగాను రూ.86వేలైంది.అయినా సుక్క నీరు కూడా రాలేదు. ప్రభుత్వం నన్ను ఆదుకోవాలి.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | మార్చి 13, 2025 | www.navatelangana.com

మహిళల సమస్యల పరిష్కారమే ఐద్వా లక్ష్యం

నవతెలంగాణ-వేములపల్లి

మహిళల సమస్యల పరిష్కారమే ఐద్వా లక్ష్యమని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి అన్నారు. ఐద్వా ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ 1981లో చైనాలో ఆల్ ఇండియా మహాసభలు జరిగాయన్నారు. అంతర్జాతీయ మహిళా సంఘం ఏర్పడి 44 సంవత్సరాలు అవుతుందన్నారు. మహిళలపై హింస, హత్యలు, అత్యాచారాలు జరగకుండా పాలకులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలకు అన్ని రంగాలలో సమాన హక్కు కల్పించాలన్నారు. మహిళల హక్కుల సాధన కోసం ఐద్వా నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు శీలం పద్మ, మండల కార్యదర్శి అనిరెడ్డి మాధవి, మండల అధ్యక్షురాలు పొదిల లక్ష్మమ్మ, సుకన్య ఎల్లమ్మ మల్లమ్మ, సువర్ణ, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ: మహిళలకు రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని ఐద్వా వన్ టౌన్ కార్యదర్శి మనుల అరుణ కోరారు. ఐద్వా ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా బుధవారం స్థానిక సీపీఐ(ఎం)



కార్యాలయంలో సీనియర్ నాయకులు గాదె పద్మ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న లైంగికదాడులు, అఘా యిత్యాలు ను ఖండిస్తూ ప్రభుత్వాలు వాటిపై ప్రత్యేక చట్టాలు తేవాలి అని డిమాండ్ చేశారు చట్ట సభలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 2 టౌన్ అధ్యక్షు రాలు కంచర్ల ఊర్మిళ బీభమ్మ మనమ్మ నిర్మల మున్ని కృష్ణవేణి సరిత లలిత స్వప్న రమణ తదితరులు పాల్గొన్నారు.

భాగ్యనగర్ కాలనీ...

ఐద్వా ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఐద్వా జెండాను ఆవిష్కరించారు. ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి ఐద్వా పాదూరు గోవర్ధన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా ఎదగాలన్నారు. చట్టసభలలో స్త్రీలకు 33శాతం రిజర్వేషన్లు అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు. నిర్మల జానకి శ్రీలత మాధవి సునీత సరస్వతి రేణుక భార్గవి మాధవి శైలజ మాధవి కమలమ్మ పాల్గొన్నారు.

75 పైసలతో సంపూర్ణ భోజనం ఎలా

- అంగన్వాడీ కేంద్రాలలో ఆరోగ్యలక్ష్మికి తిప్పలు
- మండుతున్న కూరగాయల ధరలు
- గ్యాస్ బిల్లుల ఊసే లేదు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

జన్మనిస్తూ ఏ తల్లి మరణించకూడదు జన్మించిన ప్రతిబిడ్డ ఆరోగ్యంగా ఉండాలని, మహిళల్లో చైతన్యం పెంచాలని, మాత , శిశు సంరక్షణ కిశోర బాలికలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం మూడు నుంచి ఐదు సంవత్సరాల చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యను అందించడం లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పుట్టిన శిశువు, జన్మనిపిస్తున్న తల్లి రక్తహీనత తో ఉండ కూడదు అని ప్రతి అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి పేరుతో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నారు.. ప్రభుత్వం నుంచి బియ్యము పప్పు, గుడ్లు నూనె, చింతపండు సరఫరా చేస్తున్నప్పటికీ. కూరగాయలు, ఆకుకూరలు, వస్తువులు గ్యాస్ అంగన్వాడి నిర్వాహకులు మెనూ ప్రకారం వండేందుకు గాను. సిద్ధం చేసుకోవాలి. అందుకుగాను ప్రభుత్వం నుంచి చిన్నారులకు రెండు నుంచి ఐదు సంవత్సరాలు వారికి 75 పైసలు బాలింతలు, గర్భిణీలకు 50 పైసలు ప్రభుత్వం చెల్లిస్తుంది.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కేంద్రాలు ఇలా

తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 35,700 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. అందులో నల్లగొండ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పరిశీలిస్తే నల్లగొండ జిల్లాలో తొమ్మిది ప్రాజెక్టులు మొత్తం2093 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. అందులో 262 మినీ అంగన్వాడీ కేంద్రాలను. ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా మార్చారు.67415 మంది చిన్నారులు నమోదై ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో ఐదు ప్రాజెక్టులు



ఉన్నాయి మొత్తం 1,209 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 1,126 మెయిన్ కేంద్రాలు ఉండగా 83 మినీ కేంద్రాలు ఉన్నాయి.83 మినీ కేంద్రాల అప్‌గ్రేడ్ కోసం చర్యలు చేపట్టారు. అప్‌గ్రేడ్ అయిన కేంద్రాల్లో సౌకర్యాలు పెంచారు.43373 మంది చిన్నారులు నమోదు అయి ఉన్నారు యాదాద్రి భువనగిరి జిల్లాలో నాలుగు ప్రాజెక్టులు.901 కేంద్రాలు ఉండగా 57 కేంద్రాలు మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడీగా అప్ గ్రేడ్ చేశారు.35859 చిన్నారులు నమోదై ఉన్నారు.

మండుతున్న కూరగాయల ధరలు

ఆకుకూరలు, టమాటా, ఆలుగడ్డ, సొరకాయ, మునగ కాయలు, ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. మెనూ ప్రకారం. సోమవారం కూరగాయలతో సాంబారు, మంగళవారం పప్పు ఆకుకూరలు, బుధవారం ఆకుకూరతో పప్పు, గురువారం కూర గాయలతో సాంబారు శుక్రవారం ఆకు కూరతో పప్పు శనివారంఆకు కూరతో పప్పు ఇలా ప్రతిరోజు ఆకుకూరలు, సాంబరు, కూరగాయల భోజనం, సిద్ధం చేయాల్సి ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో చాలా కేంద్రాల్లో 10లోపు చిన్నారులు 15 మందిలోపు బాలింతలు గర్భిణులు ఉంటున్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే వారి సంఖ్యను బట్టి రోజువారి భోజనాన్ని సిద్ధం చేయాల్సి ఉంటుంది . ఆకుకూరలు 20 రూపాయలకు మూడు కట్టలు, కూరగాయలు కేజీకి రూ.30 పైన ధరలు పలుకుతున్నాయి. దీంతో పెరుగుతున్న ధరలకు కనుగుణంగా ప్రభుత్వం చెల్లిస్తున్న డబ్బులు సరిపోకపోవడంతో కేంద్రాల నిర్వహకులు వారి చేతి నుంచి డబ్బులు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు సంవత్సరాల తరబడి బిల్లులు జమ చేయడం లేదని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గ్యాస్ బిల్లుల ఊసే లేదు..

అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు, గర్భిణీ బాలింతలకు మధ్యాహ్న భోజనం సిద్ధం చేసేందుకు గాను కావలసిన గ్యాస్ సిలిండర్ కొనుగోలుకు ప్రభుత్వం నుంచి నిధులు రావడం లేదని, వంట సిద్ధం చేసేందుకు గ్యాస్ సిలిండర్ అయిపోయిన ప్రతిసారి సుధీర ప్రాంతాల నుంచి కేంద్రాలకు గ్యాస్ సిలిండర్ తీసుకురావడానికి అష్ట కష్టాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. చేతి నుంచి పెట్టిన గ్యాస్ రీఫిలింగ్ డబ్బులు సంవత్సరాల తరబడి చెల్లించడం లేదని టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



జిల్లావ్యాప్తంగా పెండింగ్లో ఉన్న బకాయిలు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఏనుగుల దోరి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఐదు వారాల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు బకాయిలు చెల్లించడంతోపాటు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని కోరారు. ప్రధానంగా ఉపాధి హామీ, పనులు కల్పించడంలో క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం జరుగుతుందని పనులు దొరకక అనేకమంది పేదలు వలస బాట పడుతున్నారని వలసలు నివారించడానికి వచ్చిన ఈ చట్టాన్ని సరిగ్గా అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధి కూలీల పైన కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తుందని కొన్ని పనులే చేయాలని ప్రభుత్వం ఆంక్షలు పెట్టడం సరికాదని కూలీలు అడిగిన పనులు కల్పించి ఆదుకోవాలన్నారు. గ్రామంలో పనిచేస్తున్న సందర్భంగా శివ బాలమ్మ మహేశ్వరం పద్మకు గడ్డపారలు దిగి గాయాల పాలయ్యారు. వారికి మెడికల్ బిల్లు చెల్లించి పనికి వచ్చేవరకు హాజరేసి వేతనాలు ఇవ్వాలని చట్టంలో ఉంది దాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకు పెద్దలు ఉపాధి కూలీల సంఘం గ్రామ అధ్యక్షులు, మద్ది రాజ్యలక్ష్మి పలక కార్యదర్శి చేపూరి కవిత నాయకులు పులిజాల శారద .పాటి ధనమ్మ. గుండ్రాటి నర్సిరెడ్డి దేవరపల్లి కవిత. పన్నాల సంధ్య. బండారు అరుణ. బిల్లపాటి లలిత., గుండ్రేటి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు బయట తిరగొద్దు

- పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి
- పోస్టర్ అవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా అధికారులు

నవతెలంగాణ-భువనగిరి

పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ఎండలో పనిచేసే వారు వడదెబ్బకు గురికాకుండా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్ అధికారులను ఆదేశించారు. బుధవారం జెడ్పీ కార్యాలయంలో ఆరోగ్య శాఖ అధ్వర్యంలో ముద్రించిన పోస్టర్‌ను ఆయన అవిష్కరించి మాట్లాడారు.రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల దష్ట్యా ప్రజలు, నేరుగా సూర్యకిరణాలు తాకే స్థలాల్లో పనిచేసే వారు వడదెబ్బకు గురికాకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా వైద్య, విద్య, డిజాస్టర్ మేనేజిమెంట్ అథారిటీ, వ్యవసాయ పశుసంవర్ధక, పబ్లిక్ వర్క్స్, పర్యావరణ, కాలుష్య నివారణ, మున్సిపల్ కమిషనర్ శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. కూడళ్ల వద్ద, పార్కుల వంటి స్థలాల్లో చలివేంద్రాలు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేసి తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. మూగజీవులు, పశువులకు నీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో, వైద్యఅధికారి పాపారావు, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

వైద్యఆరోగ్య శాఖ అధ్వర్యంలో పలు జారీ చేసిన సూచనలు

భానుడి భగ భగలు

ప్రస్తుతం తీవ్రరూపం దాల్చాయి. చాలా ప్రాంతాల్లో ఇప్పటికే 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మార్చి ప్రారంభంలోనే పరిస్థితి ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలలో ఎలా ఉంటుందో అని జనం బెంబేలెత్తిపోతున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో వడదెబ్బ బారినపడే ప్రమాదం ఉందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ తో పాటు తప్పనిసరిగా సరైనా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఈ సందర్భంగా వడదెబ్బ తగిలినప్పుడు శరీరంలో వచ్చే మార్పులేంటి? వడదెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలు సూచనలు జారీ చేశారు.

వడదెబ్బ తగిలితే కనిపించే లక్షణాలు

వడదెబ్బ తగిలిన వారి శరీర ఉష్ణోగ్రత విపరీతంగా పెరుగుతుంది. శరీరం వేడి తగ్గించుకోవడం కోసం వేగంగా శ్వాస తీసుకుంటారు. అలాగే, గుండె కూడా వేగంగా కొట్టుకుంటుంది. ఎండ ప్రభావంతో కళ్లు తిరగటం, కాళ్ల వాపులు, శరీర కండరాలు పట్టుకోవడం, అధిక చెమట పట్టడం, తల తిరిగి పడిపోవడం వంటివి లక్షణాలు **కనిపిస్తాయి.ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించి సత్వర వైద్యం అందించాలి.**

వడదెబ్బ తగిలిన వారికి ప్రాథమిక చికిత్స

వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే నీడకు తీసుకెళ్లాలి. చల్లని నీరు, ఐస్‌తో ఒళ్లంతా తుడవాలి. చల్లని గాలి తగిలేలా ఉంచాలి.ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరి బొండం లేదా చిటికెడు ఉప్పు, చక్కెర కలిపిన నిమ్మరసం, గ్లూకోజు ద్రావణం వంటివి తాగించాలి. వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలోకి వెళ్తే వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించాలి.

వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు

వేసవిలో డీహైడ్రేషన్ అధికంగా ఉంటుంది. దాన్ని నివారించేందుకు రోజుకు కనీసం 15 గ్లాసుల నీళ్ల తాగాలి. భోజనం మితంగా చేయాలి.మండే ఎండలో తిరిగి ఇంటికి వచ్చినప్పుడు పుష్కలంగా నీరు తాగాలి. కొబ్బరినీళ్లు, నిమ్మరసం, మజ్జిగ, తాజా ఉండే రసాలు తీసుకోవాలి.అలాగే, రెగ్యులర్‌గా పుచ్చకాయ, దోసకాయ, చెరకు రసం, ద్రాక్ష, మామిడి పండ్ల జ్యూస్‌లను తాగాలి.అధిక ఉష్ణోగ్రతలలో వ్యాయామం చేయకూడదు.చల్లటి నీటితో స్నానం చేయాలి.లేత రంగు, వదులుగా, సౌకర్యవంతమైన దుస్తువులు ధరించాలి.ఎండలో వెళ్లేటప్పుడు కళ్లకు సన్ గ్లాసెస్, తలకు టోపీ వంటివి ధరించాలి.రోడ్లపై అమ్మే కలుషిత ఆహారం తినవద్దు. ఇంట్లో వండుకున్నవి మాత్రమే తినాలి.నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లు, కూరగాయలను ఆహారంగా తీసుకోవాలి.ఆల్కహాల్ తీసుకోవడం మానుకోవాలి. ఎందుకంటే ఇది శరీరంలో ఎక్కువగా వేడిని ఉత్పత్తి చేస్తుంది. సరైన జాగ్రత్తలు పాటించాలి: డాక్టర్ మనోహర్ డీఎంహెచ్‌వోఎండలు తీవ్రరూపం దాల్చినందున ఎండ వేడిమినుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు తరుచూ నీటిని తాగాలి. సాధ్యమైనంత వరకు ఎండలో తిరుగకూడదు. అత్యవసర పరిస్థితిలో గొడుగు, లేదా క్యాపులు వాడాలి. ఎండలో తిరగాల్సిన పరిస్థితి వస్తే కొబ్బరినీళ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు నీటిలో కలిపి తాగడం ఉత్తమం. పండ్లను బాగా తీసుకోవాలి.

నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి

వేసవిలో నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని



జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్ ఆదేశించారు. బుధవారం జెడ్పీ సమావేశ మందిరంలో సబ్‌కి యోజనా సబ్‌కా వికాస్‌లో భాగంగా జిల్లా పంచాయితీ ప్లానింగ్ కమిటీ సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వేసవి ప్రారంభమైన దష్ట్యా నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న గ్రామాలను ముందస్తుగా గుర్తించి ప్రణాళిక బద్ధంగా మిషన్ భగీరథ నీరు క్రమం తప్పకుండా సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. వేసవి కాలం నేపథ్యంలో స్థానిక ఎంపీడీవోలకు ప్రతి రోజు ఆర్ఎస్‌డబ్ల్యూ ఏఈవకు కలవాలని వారికి సెలవు ఇచ్చే ముందు ఒకరికి ఇంచార్జ్ అప్పగించి ఇవ్వలన్నారు. గత సంవత్సరం నీటి ఎద్దడిని ఎదుర్కొన్న గ్రామాలలో సమస్య పునరావృతం కాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ఎంపీడీవోలు క్షేత్ర స్థాయిలో గ్రామాలు తిరిగి త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సరిచేయాలన్నారు.. అన్ని గ్రామాల్లో వెంటనే బోర్ల మరమ్మతులు, ఫ్లషింగ్ చేయించాలని ఆదేశించారు.తాగు నీటిని వధా కాకుండా గ్రామాలలో ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు, ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.కార్యాచరణ ప్రణాళికపై వారంలోగా నివేదికలు సమర్పించాలన్నారు. జిల్లాలోని మండలాలు, హబిటేషన్, ఎక్కడ తాగు నీటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలన్నారు. తాగు నీటి పైప్ లైన్ లేని ప్రదేశాల్లో ట్యాంకర్ సహాయంతో నీటి సరఫరా అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎంపీడీఓలు ముందే గ్రామాల వారీగా సమీక్షించుకుని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. వేసవిలో గ్రామాల్లో ఓహెచ్ఎస్ ట్యాంకులను శుభ్రంగా ఉంచి, వ్యాధులను నివారించుటకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా నీటి సరఫరా చేయడంలో ఇబ్బందులు ఎదురైతే స్థానికంగా నీటి సరఫరా చేసేందుకు ప్రత్యామ్నాయ కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో శోభారాణి, అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలు- ఓటరు చైతన్యంపై ప్రజాచైతన్య కళాయాత్ర

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



స్థానిక ఎన్నికలు-ఓటరు చైతన్యంపై యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ప్రజాచైతన్య కళాయాత్ర బుధవారం చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి విచ్చేసింది. సందర్భంగా ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడారు. స్థానిక ఎన్నికలో ప్రజా సమస్యలపై పోరాడే అభ్యర్థులను గెలిపించాలన్నారు. గ్రామ అభివృద్ధిని సాధించాలి, అవకాశవాదులను, స్వార్థపరులను ఓడిద్దామని తెలిపారు. ప్రజా నాట్యమండలి కళ కళ కోసం కాదు,కళ ప్రజల కోసం, కళా ప్రగతి కోసం అన్నారు. ప్రజల బాధలు, గాథలను కళారూపాలతో ప్రదర్శిస్తూ,ప్రజలను చైతన్యం చేస్తూ న్నామన్నారు. ప్రజావ్యతిరేక విధానాలు అవలంబించే పాలకవర్గాలకు పాటనే పోరాట ఆయుధంగా మలచిముందుకు పోతున్నామన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ విప్లవ పోరాటం నుండి నేటి సామాజికఅంశాలపై పోరాటాల వరకు తెలుగు నేలపై ప్రజా నాట్యమండలి పాత్ర అద్వితమైనదన్నారు. అక్షరాస్యత ఉద్యమంలో వేలాది మంది కళాకారులు లక్షలాది మంది నిరక్షరాస్యులకు అక్షర దీపాలై వెలుగు నింపారని తెలిపారు. ప్రజల్లో ఉన్న అంధవిశ్వాసాలను, సామాజిక అసమానతలు రూపుమాపుతూ నిత్యం ప్రజల గొంతుకై ముందుకు పోతుందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు నిస్వార్థంగా, నిజాయితీగా ప్రజలకు సేవ చేసే ప్రజా నాయకులను ఎన్నుకోవాలన్నారు. ఓటర్లను కొనుగోలు చేసి మద్యంతో గ్రామాల్లో ఏరులై పాలించి గెలిచి గెద్దెనక్కి మనల్ని దోచుకునేందుకు పాలకులు కొందరు వస్తున్నారని తెలిపారు.గ్రామీణ ప్రజలను చైతన్యం చేసేందుకు యాదాద్రిభువనగిరి జిల్లావ్యాప్తంగా 17 మండలాల్లో ఈ కళాయాత్ర జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, మండల కమిటీ సభ్యులు బోయ యాదయ్య, రొడ్డ సోని, పంతంగి గ్రామశాఖ కార్యదర్శి రత్నం శ్రీకాంత్, సబ్ శాఖ కార్యదర్శులు నేరడి మహేష్, నందగిరి వెంకటేష్ గ్రామకమిటీ సభ్యులు అంతటి అశోక్, బోయ బాలనర్సింహ, చీర అలివేలు,రొడ్డ యాదయ్య, మీసాల లింగయ్య, బోయ మధు, ఎస్.కె.మదార్, నక్కలింగస్వామి,రొడ్డశివకుమార్ గ్రామశాఖ సభ్యులు చేకూరి రమేష్, గుడ్డేటి సుజిత్, బర్రె రాజు పెరియర్, సుక్క శ్రీకాంత్, రొడ్డ శ్రీకాంత్, బోయ పృథ్వీరాజ్, బోయ సాయి కిరణ్, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివకుమార్, కార్యదర్శి ఈర్లపెల్లి ముత్యాలు రాష్ట్ర కమిటీ సభ్యులు దేశపాక రవి, జిల్లా ఉపాధ్యక్షులు కొలుపుల వివేకానంద, గంటెపాక శ్రీకృష్ణ,తుర్కపల్లి నరేష్ పాల్గొన్నారు.

సీఎంఆర్ బియ్యాన్ని గడువులోగా అందజేయాలి

- తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ డీఎస్ చౌహన్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రాష్ట్రవ్యాప్తంగా మిల్లర్లు ప్రభుత్వానికి అందజే యవలసిన సీఎంఆర్ బియ్యాన్ని తుది గడువులోగా అందజేయడానికి తగు చర్యలు తీసు కోవాలని రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ డిఎస్ చౌహన్ అన్నారు. హైదరాబాదులో జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా మేనేజర్లు, జిల్లా పౌరసరఫరాల అధి కారుల సమావేశం బుధవారం నిర్వహించారు. తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో సీఎంఆర్ డెలివరీ వేగవంతం చేయడానికి గాను అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి జిల్లా రైస్ మిల్లర్లు ఇతర అధికారులతో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి ఒక్క మిల్లర్ కమిషనర్ ఆదేశాలను తూ.చా తప్పకుండా పాటించాలని కోరారు. ఎవరైనా మిల్లర్లు ప్రభుత్వ ధాన్యాన్ని దుర్వినియోగం చేస్తే అట్టి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంత కాకుండా ఇప్పటినుంచి జిల్లాలో ఏర్పాటు చేసిన తనిఖీ బృందాలు మిల్లులను చెక్‌చేసి నివేదికలు ఎప్పటికప్పుడు సమర్పించాలని కోరారు. మిల్లర్లు కూడా బియ్యం డెలివరీ వేగవంతం చేసిన ఎడల రానున్న యాసంగి పంట కాలంలో వచ్చే ధాన్యానికి తగు స్థలం ఏర్పడుతుందని అదేవిధంగా ఇప్పుడు బియ్యం సరఫరా పూర్తి చేయని మిల్లర్లకు ఎట్టి పరిస్థితులలోనూ ధాన్యం కేటాయింపులు చేయమని తెలియజేశారు. జిల్లా మిల్లర్లు తాము దించుకున్న ధాన్యానికి గాను సరిపడు బ్యాంకు గ్యారంటీని సమర్పించే ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రైస్ మిల్లర్లతో పాటు పౌరసరఫరాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పుట్టినరోజు వేడుకలకు హాజరైన చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పట్టణ కేంద్రానికి చెందిన నల్లపనేని వెంకటరమణ కుమారుడి జన్మదిన వేడుకలకు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగ య్య హాజరై చిన్నారిని ఆశీర్వదించి కుటుంబ సభ్యులకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవీందర్ చౌదరి జింకల కార్తిక్ బందుమిత్రులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గ దేవాలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నోముల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కనకదుర్గాదేవి అమ్మవారి ఆలయానికి స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డ్ కౌన్సిలర్ రాచకొండ సునీల్ కుమార్ బుధవారం ఆలయ కమిటీ సభ్యులకు రూ.1లక్ష 116 విరాళం అందజేశారు.

బుచ్చి రాములు గౌడ్ మృతికి నివాళి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు చెందిన తండు బుచ్చి రాములు గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ జానయ్య గౌడ్, ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ కొండ శ్రీను గౌడ్, సొసైటీ సభ్యులు భూపతి వెంకటనారాయణ, కొండ యాదగిరి, కొండ శ్రీను, చౌగోని వెంకన్న, మాదగోని వెంకన్న, కొండ శేఖర్, కొండ సైదులు గౌడ్‌లు పాల్గొన్నారు.

ఎండిపోయిన వరిపొలాల పరిశీలన

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని మామిడాల గ్రామంలోని ఎండిపోయిన వరి పొలాలను బుధవారం మండల వ్యవసాయ అధికారి సిహెచ్ నాగేశ్వరరావు పరిశీలించడం జరిగినది. మండలంలో మొత్తం పూర్తిగా ఎండిపోయిన పొలాలు 71 ఎకరాలుగా ఉన్నాయని ఇంకా 250 ఎకరాలు నీరు అందక ఎండిపోయే పరిస్థితిలో ఉన్నాయన్నారు. భూగర్భ జలాలు పడిపోవటంతో బోర్లకి నీరు అందక వరి పొలాలకి నీరు అందించే స్థితిలో రైతులు లేరన్నారు. పరిస్థితి ఇట్లా ఉంటే నీరు అందక వరి ఎండిపోవటం అనేది చాలా ఎక్కువగా ఉంటుందన్నారు.

బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో యూట్యూబర్

నవతెలంగాణ-నూతనకల్

మండల కేంద్రానికి చెందిన బయ్య సన్నీ యాదవ్, అలియాస్ బయ్య సందీప్‌పై బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసు నమోదు చేసినట్లు పోలీస్ సిబ్బంది బుధవారం తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం అతను సోషల్ మీడియా అకౌంట్స్‌లో బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినట్లు పేర్కొన్నారు. అతనిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. తన స్వలాభం కోసం అమాయక ప్రజలను ఆర్థికంగా నష్టపెట్టి వారి ప్రాణాలకు ముప్పు తెచ్చే విధంగా చేసినందుకు చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చిట్యాల



ప్రజా సమస్యలను పరి ష్కరించాలని కోరుతూ నేడు మున్సిపల్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నా కార్యక్రమంలో ప్రజల పెద్ద ఎత్తున పాల్గొనాలని మండల కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య పిలుపు నిచ్చారు. బుధవారం నాడు పుర పరిధిలోని నాలుగు, ఐదు వార్డుల్లో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదవ వార్డులో లయోలా స్కూల్ ముందు కృష్ణ వాటర్ పైప్ లైన్ పగిలిపోయి సుమారు 8 నెలలు గా త్రాగునీరు కలుషితమై ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. నాలుగో వార్డ్‌లో బాణావత్ శ్రీదేవి ఇంటిదగ్గర ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు లైన్ సమస్యను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, పట్టణకార్యదర్శి బొబ్బలి సుధాకర్ రెడ్డి, ఐత రాజు యాదయ్య, మేడి సుగుణమ్మ జిట్ట స్వామి వీరమల్ల చంద్ర మౌళి కడకంచి అండాలు, ఎల్లమ్మ ప్రేమలత పాల్గొన్నారు.

పిట్టంపలలో సమస్యలపై సర్వే

చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో బుధ వారం వివిధ సమస్యల పై సీపీఐ(ఎం) సర్వే నిర్వహించి గ్రామ ప్రజలతో మండల కమిటీ సభ్యులు ఆరూరి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ మెట్టు పరమేష్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లెలు ప్రత్యేక అధికారుల పాలనలలో సమస్యల నిలయంగా ఉన్నాయని అన్నారు. జాతీయ రహదారి నుండి పిట్టంపల్లి వరకు పిట్టంపల్లి నుండి చిన్నకాపర్తి పేరే పెల్లి, ఆరెగుడెం, భోంగోనిచెరువు గ్రామాలను కలిపే లింక్ రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మెట్టు చంద్రయ్య, మెట్టు మల్లేష్, మెట్టు బలరాం, బాతరాజు లాలు, వేణు, శివ, మెట్టు నరసింహ పాల్గొన్నారు.

ఆస్తి పన్ను వన్‌టైం సెటిల్ మెంట్ రాయితీ ఇవ్వాలి

నవతెలంగాణ-సూర్యాపేట

గ్రేటర్ హైదరాబాద్ తరహాలో ఆస్తిపన్ను వన్ టైం సెటిల్ మెంట్ 90శాతం వడ్డీ రాయితీ మున్సిపాలిటీలకు వెంటనే ప్రకటించాలని సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాస్ సాయికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సీతారామపురంలో జరిగిన పార్టీ వన్ టౌన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024-25 సంవత్సరం సంబంధించిన ఆసిపన్ను చెల్లించే వారి కి వడ్డీ 90శాతం రాయితీ ఇవ్వడం ద్వారా ఇంటి పన్నులు 100 శాతం పూర్తయి మున్సిపాలిటీలకు ఆదాయం రావడానికి అవకాశం ఉందన్నారు. ఒకే రాష్ట్రంలో రెండు విధానాలు ఉండకుండా జిహెచ్ఎంసి తరహాలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్లకు, మున్సిపాలిటీలకు,నగర పంచాయతీలకు తొంబై శాతం ఆస్తి పన్ను వడ్డీ మాఫీ ప్రకటించి ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు మామిడి పుల్లయ్య కప్పల సత్యం, నగిరి జయమ్మ, పిట్టల రాణి, గంగపురి శశిరేఖ, ఒట్టే ఎర్రయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు ప్రారంభం

నవతెలంగాణ-పెనపహాడ్

మండల కేంద్రంలోని వివిధ గ్రామపంచాయతీలలో ఉపాధి పనులు చేపట్టారు. ఈ సందర్భంగా చెట్ల ముకుందాపురం గ్రామపంచాయతీలో కూలీలకు పనులు కల్పించడం ద్వారా వేరే గ్రామాలకు వలస పోకుండా ఉంటారని గ్రామపంచాయతీ కార్యదర్శి జానకి రాములు తెలిపారు. ఉపాధి హామీ పని కోసం జాబ్ కార్డు లేని వారు ఎవరైనా కొత్తవారు ఉంటే వాళ్ళ గ్రామపంచాయతీ కార్యదర్శి దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తు చేసిన 15 రోజుల్లో జాబ్ కార్డు ఇచ్చి ఉపాధి హామీ పని కల్పిస్తామన్నారు. ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జానకి రాములు, ఫీల్డ్ అసిస్టెంట్ మామిడి విజయ కుమారి గ్రామ కూలీలు పాల్గొన్నారు.

మిర్యాలగూడ విద్యుత్ డీఈ గా శ్రీనివాస చారి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ విద్యుత్ శాఖ డీఈగా శ్రీనివాస్ చారి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో డీఈ టెక్నికల్ గా పనిచేస్తున్న శ్రీనివాస్ చారి బదిలీపై మిర్యాలగూడకు వచ్చారు. 1996 లో ఏఈ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ చారి 2010 వరకు హైదరాబాదులో పనిచేశారు. పదోన్నతి పై జహీరాబాద్ ఏడిఈ గా నాలుగు సంవత్సరాలు సేవలందించారు. గజ్వేల్‌లో డీ ఆపరేషన్‌గా ఐదు సంవత్సరాలు పని చేసి భువనగిరి జిల్లాలోని ఎస్సీ కార్యాలయంలో డీఈ టెక్నికల్‌గా మూడేండ్లు పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడం లక్ష్యంతో పని చేస్తానన్నారు విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా తమను సంప్రదించవచ్చని చెప్పారు డివిజన్లో విద్యుత్ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, ఆయా యూనియన్ల నాయకులు స్వాగతం పలికారు.

'కాంగ్రెస్ వాళ్లు తెచ్చిన కరువు'

నవతెలంగాణ-మోతె

ఈ కరువు కాలము తెచ్చినది కాదని కాంగ్రెసోళ్లు తెచ్చిన కరువు అని నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బిఖ్య తండా లాల్ తండా బళ్ళు తండా రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామంలోని ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి మాట్లాడారు. రైతులు శ్రీరామ్ సాగర్ జలాల కోసం కండ్లు కాయలు కాచే విధంగా ప్రతిరోజు ఎదురుచూస్తున్నారని విచారము వ్యక్తం చేశారు. రైతుల పొలాలు ఎండిపోతుంటే నీటిపారుదల శాఖ మంత్రి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శీలం సైదులు నాయకులు మిక్కిలి నేని సతీష్ నూకల శ్రీనివాస్ రెడ్డి పనస మల్సూరు గౌడ్ కారింగుల శ్రీనివాస్ గౌడ్ దేవుల గుండాల గంగులు బి గాంధీ, కే వెంకన్న, జిల్లా పెళ్లి ముత్తయ్య, పిట్టల నగేష్, సాజ యూత్ అధ్యక్షులు జానీ భాష పాల్గొన్నారు.

రైతు భరోసా అందించాలి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



రైతులందరికీ రుణమాఫీ అమలు చేసి, రైతు భరోసా అందించాలనీ సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చెరుకు సత్యం అన్నారు. సూర్యాపేట మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో బుధవారం సీపీఐ(ఎం) గ్రామశాఖ సమావేశం గుండగాని మహేశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుకు సత్యం పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మార్చి 26న స్థానిక సమస్యలపై సీపీఐ(ఎం) జిల్లా కమిటీ తలపెట్టిన సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మాజీ మండల కార్యదర్శి మారం చంద్రారెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శి జలగం సత్తయ్య ,మండల కమిటీ సభ్యులు పొదిలా అంజయ్య, గ్రామ ఉపసర్పంచ్ కుమ్మం వెంకన్న, నాయకులు నర్ర అంజయ్య, అనంతుల అంజయ్య అనంతుల ఎల్లయ్య, పగడోజు లక్ష్మయ్య బొడ్డు వీరయ్య, అనంతుల సురేష్, చెరుకు మల్లేష్, జడ వెంకన్న పాల్గొన్నారు.

విద్యుత్‌ద్ఘాతంతో గేదె మృతి

- సుమారు రూ. 80వేలు నష్టం



నవతెలంగాణ-నిడమనూరు

ప్రమాద వశాత్తు విద్యుత్‌ద్ఘాతానికి గురై గేదె మృతి చెందిన ఘటన బుధవారం మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మారుపాక గ్రామ పంచాయితీ పరిధిలోని లక్ష్మి పురం గ్రామానికి చెందిన అంబటి శ్రీనుకు చెందిన గేదె మేత మెసెందుకు ప్రమాద ప్రమాద వాశాత్తు ట్రాన్సపార్మర్ వద్ద విద్యుత్ షాక్ తగిలి అక్కడిక్కడే మృతి చెందింది. గెద విలువ సుమారు రూ. 80వేలు ఉంటుందని తమను ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకున్నాడు

శాంతి భద్రతలు కాపాడేందుకు కృషి :సీఐ

నవతెలంగాణ-మిర్యాలగూడ

శాంతి భద్రతలు కాపాడేందుకు తమ వంతు కృషి చేస్తానని వన్టౌన్ సీఐ మోతిరాం అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో గంజాయి నివారణ కోసం గట్టి చర్యలు తీసుకుంటామన్నారు గంజాయికు బానిసైన యువతను అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇస్తామన్నారు గంజాయి ఎక్కడి నుంచి సరఫరా అవుతుందో మూలాలు తెలుసుకొని దానిని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. రౌడీ షీట్లను అనుమానస్పద వ్యక్తులను ఎప్పటికీ పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చామని గొడవల్లో జోక్యం చేసుకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్టు తెలిపారు. శాంతి భద్రతను కాపాడేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణ వరకు గ్రూప్స్ నియమాకాలను ఆపాలి

నవతెలంగాణ-చింతలపాలెం

ఎస్సీ వర్గీకరణ చట్ట రూపం దాల్చే వరకు గ్రూప్స్ నియమాకాలను నిలుపుదల చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కణితి ప్రశాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో బుధవారం నుండి ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు చేపడతామని అన్నారు. ఈ నిరసన దీక్ష కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ సినియర్ నాయకులు చింత్రియాల సోమయ్య మాదిగ ప్రారంభించారన్నారు. ఈ దీక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా నాయకులు చింత్రియల బాలచంద్రు మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలక ఏసు మాదిగ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు చింత్రియాల రామారావు మాదిగ, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింత్రియాల పిచ్చయ్య మాదిగ, గ్రామ ఉపాధ్యక్షులు చింత్రియాల గోపి మాదిగ, మండల సినియర్ నాయకులు చింత్రియాల శ్యామ్, చింత్రియాల నాగరాజు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ల అరెస్టు అప్రజాస్వామికం

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12,769 గ్రామ పంచాయతీలలో ఐదు సంవత్సరాల పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి గ్రామాల అభివృద్ధికి తోడ్పడిన సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, మాజీ సర్పంచ్‌ల అరెస్టు అప్రజాస్వామికమని తుంగతుర్తి మాజీ ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ మాజీ సర్పంచులు అందరూ కలిసి ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇవ్వాలని హైద్రాబాద్‌కు వెళ్తుంటే సర్పంచులను ప్రభుత్వం అడ్డుకోవడం, అక్రమంగా నిర్బంధించడం అప్రజాస్వామికమని మాజీ ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్ అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మాజీ సర్పంచ్‌ల బకాయిలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ బిల్లులను విడుదల చేయకపోవడంతో ఇప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా 63 మంది మాజీ సర్పంచులు అప్పులు కట్టలేక జీవితంపై విరక్తి చెంది మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆపదలో సహాయపడేందుకే లయన్స్ క్లబ్

నవతెలంగాణ-హాలియా

ఆపదలో సహాయపడేందుకే లయన్స్ క్లబ్ ప్రపంచ వ్యాప్తంగా పని చేస్తున్నాయని ఎక్స్‌టెన్షన్ చైర్మెన్లు రేపాల మదన్మోహన్, కోడే సతీష్ కుమార్లు అన్నారు. మంగళవారం రాత్రి లయన్స్ క్లబ్ ఆఫ్ హాలియా నూతన అధ్యక్షుడిగా వీరమళ్ల శ్రీనివాస్, కార్యదర్శిగా సక్రునాయక్, కోశాధికారిగా రిమ్మలపూడి రామకృష్ణలను ఎన్నుకొని ఎన్నుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్లు సేవే లక్ష్యంతో పని చేస్తున్నాయని. హాలియా లయన్స్ క్లబ్ కూడా పరిసర ప్రాంతంలో నిరుపేదలకు అవసరమైన ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అదే విధంగా ఐ డొనేషన్ గురించి ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. ఈసందర్భంగా రేపాల మదన్మోహన్, డయాబెటిక్ కేట్లను, స్పోర్స్ కిట్లను క్లబ్బు అందించగా వారు హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అందజేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో లయన్ సభ్యులు చిట్లిపోలు యాదగిరి, మేడేపల్లి మోహన్రావు, యడవల్లి నరేందర్రెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్రెడ్డి, మందడి రామదుర్గారెడ్డి, పెలపూడి బాలకృష్ణ సులక వెంకట్ రెడ్డి, వీరమళ్ల కృష్ణయ్య తరి రాము, గుండా కృష్ణమూర్తి, రేపాల వెంకన్న, చెన్ను వెంకటిరెడ్డి కొడుమూరు వెంకట్రాంరెడ్డి, డాక్టర్ రవీందర్రెడ్డి, కుక్కడపు రమేష్ పోలా వెంకటేశ్వర్లు. శ్రీ నివాస్రెడ్డి, మజార్ మొయినుద్దీన్, యోగానందరెడ్డి, శ్రీకాంత్, నల్లగొండ క్లబ్ నుంచి పిచ్చయ్య, శంకర్రెడ్డి, డాక్టర్ కడ్డిమి హరినాథ్. అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్య జనని ఆధ్వర్యంలో గర్భిణులకు అవగాహన శిబిరం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణంలోని ఐశ్వర్య సాయి మండపంలో బుధవారం ఆర్య జనని ట్రస్ట్ చైర్మన్ అనుపమ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో గర్భిణులకు అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పుట్టే బిడ్డలు ఆరోగ్యవంతులుగా పుడతారన్నారు. అనంతరం గర్భిణులకు పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, గాజుల సుకన్య, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ కె.వి కృష్ణవేణి, సిడిపిఓ జె. అనురాధ, సాయి మందిరం చైర్మన్ వనమా వెంకటేశ్వర్లు, యాట మధుసూదన్ రెడ్డి, కోనేటి వెంకన్న, పెండెం స్వర్ణలత, చంద్రశేఖర్, కే.కృష్ణ, దాసరి శంకరయ్య, పుప్పాల వెంకటరమణ, రామకృష్ణ పాల్గొన్నారు.

రిటైర్డ్ అటవీ శాఖ ఉద్యోగిని బెదిరించి రూ.46లక్షలు వసూలు

- ఇద్దరు నిందితుల అరెస్టు..రూ. 14లక్షలు, కారు, స్మార్ట్ ఫోన్, ప్రామిసరి నోట్లు స్వాధీనం
- డిఎస్పీ రాజశేఖర్ రాజు

నవతెలంగాణ-మిర్యాలగూడ



విశ్రాంత అటవీ శాఖ ఉద్యోగి (69)ని నాలుగేళ్లుగా బెదిరిస్తూ రూ.46లక్షలు వసూలు చేసిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్టు మిర్యాలగూడ డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుమలగిరి మండలం గట్టుమీది తండాకు చెందిన ఆంగోతు గణేష్, కుర్ర శంకర్ లు విశ్రాంత ఉద్యోగి మద్యం మత్తులో ఉండగా వేరే మహిళను అతని వద్ద ఉంచి అసభ్యకర ఫోటోలు, వీడియోలు తీసి గత 4సంవత్సరాలుగా బెదిరిస్తూ సుమారు రూ. 46లక్షలు వసూలు చేశారని ఆయన తెలిపారు. వ్యవసాయంలో వచ్చే ఆదాయం సరిపోక కుటుంబ అవసరాలకు, విలాసాలకు సులభంగా డబ్బు సంపాదించాలని రాగడప బీట్‌లో సెక్షన్ ఆఫీసర్‌గా పని చేసే సమయంలో నిందితుడు పరిచయమయ్యాడన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం అదును చూసి ఫిబ్రవరి 11,2022న సూర్యాపేటలో బాధితుడితో మద్యం సేవించి గుర్తు తెలియని మహిళను డబ్బు ఇస్తామని మహిళను బాధితుడి ఒడిలో పడుకో బెట్టి వీడియోలు, ఫోటోలు తీసి కుటుంబ సభ్యులకు చూపుతామని బెదిరిస్తూ 2022 సంవత్సరం నుండి 2024 వరకు సుమారు 19 ప్రామిసరీ నోట్లు రాయించుకుని అసలుకు వడ్డీ కలిపి 46లక్షలు వసూలు చేశారని తెలిపారు. బెదిరిస్తున్న విషయం తెలుసుకున్న గణేష్ భార్య ప్రమీల తనకు బంగారు నగలు కావాలని మళ్లీ బెదిరించి డబ్బులు తీసుకుని నగలు చేయించాడని ఆయన తెలిపారు. అదేవిధంగా గణేష్ బావమరిది తిరుమలగిరి సాగర్ మండలం ఎల్లాపురం తండాకు చెందిన కుర్ర శంకర్ కూడ వీడియోలు, ఫోటోలతో బెదిరించి రూ. 2.55లక్షలు ఇవ్వగా బంగారం, ఎర్టిగా కారు కొన్నాడు. మళ్లీ ఫిబ్రవరి నెలలో రూ. 3లక్షలు ఇవ్వాలని లేకుంటే చంపుతానని బెదిరించాడని మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని తెలిపారు. పట్టణంలోని హనుమాన్ పేట్ ఫ్లై ఓవర్ వద్ద బుధవారం ఉదయం ఐదున్నర గంటలకు వాహనాలు తనిఖిలలో నిందితులు గణేష్, శంకర్‌లు పారిపోతుండగా పట్టుకుని, ఎర్టిగా కారు, ఒక స్మార్ట్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితులపై తిరుమలగిరి సాగర్, విజయపురి టౌన్, వాడపల్లి పోలీస్ స్టేషన్లలో కేసులున్నాయని, రౌడీ షీట్ ఓపెన్ చేయనున్నట్టు తెలిపారు. కేసును చెదించిన ఇన్స్పెక్టర్ పి. నాగార్జున, ఎస్ఐలు హరీష్ రెడ్డీ, బి. రాంబాబు, పీసీలు బాలకృష్ణ, కళ్యాణ్, ఎండి. అక్బర్ పాషా, ఎం. రామకృష్ణలను నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

ఇతర ప్రాంతాల్లో డిప్యూటేషన్ లో ఉన్న వైద్య సిబ్బంది డిప్యూటేషన్లు రద్దు

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇతర ప్రాంతాలలో డిప్యూటేషన్‌లో ఉన్న వారి డిప్యూటేషన్లను రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కు తెలిపారు .నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రి ,ప్రభుత్వ వైద్య కళాశాలపై జిల్లా కలెక్టర్ బుధవారం తన ఛాంబర్లో రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు డాక్టర్ శివరాం ప్రసాద్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్షించారు. డిప్యుటేషన్ల రద్దుతో పాటు, ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకిగాను అవుట్ సోర్సింగ్ పద్ధతిన నియమించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డి ఎం ఈకి వివరించారు. అంతేగాక ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్‌ను త్వరలోనే ప్రారంబి .ంచనున్నట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాల సిబ్బందిని పెంచడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, ఈ పోస్టుల భర్తీకి సాధ్యమైనంత త్వరగా ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని చెప్పారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధానాస్పత్రి సూప రింటెండెంట్ అరుణకుమారి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీవాణి, డి సి హెచ్ ఎస్ మాత్రు నాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్లు హాజరయ్యారు.

రైతులు సహకరించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రస్తుతం సాగులో ఉన్న పంటలు ఎండిపోకుండా ఆయకట్టు చివరి భూముల వరకుసాగునీరు అందించేందుకు జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలకు రైతులు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఇందుకుగాను రైతులు కాలువలకు గండ్లు కొట్టడం, నీరు మళ్ళించుకోవడం వంటివి చేయవద్దని, వారి పరిధిలో ఉన్న ఫీడర్ ఛానళ్లు, సబ్ మైనర్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకున్నట్లయితే సాగునీరు సులభంగా వస్తుందని, అలాగే వచ్చే సీజన్ కు నీరు సులభంగా అందుతుందని అన్నారు. బుధవారం కలెక్టర్ గుర్రంపోడు, కనగల్ మండలాల పరిధిలో డి-25 కెనాల్ ను తనిఖీ చేశారు .ఈ కాల్వ కింద కాల్వ చివరి భూముల వరకు సాగునీరు అందుతున్నది లేనిది పరిశీలించారు. గుర్రంపల్లి క్రాస్ రోడ్డు వద్ద ,అలాగే మారేపల్లి వరకు కాలువను తిరిగి పరిశీలించిన తర్వాత ఆమె మాట్లాడుతూ అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి ఈరోజు ఎక్కువ నీటిని విడుదల చేసినందున రాత్రి లోపు ఈ కాలువ చివరి వరకు సాగునీరు వచ్చే అవకాశం ఉందని, వచ్చే నీళ్లన్నింటిని జాగ్రత్తగా వాడుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా కాలువలు,సబ్ మైనర్లలో చెట్లు, పిచ్చి మొక్కలు వంటివి లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని, వచ్చే సీజన్ కు ఇది బాగా ఉపయోగపడుతుందని తెలిపారు .ఇరిగేషన్, రెవెన్యూ, వ్యవసాయ,పోలీస్, తదితర శాఖల అధికారులు సైతం వచ్చే నీటిని బాధ్యతగా ఆయకట్టు చివరి భూముల వరకు అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నెహ్రూ,డీ ఈ లు, ఏఈ లు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.



సమస్యల సాధనకు బలమైన పోరాటాలు చేయాలి

- ఐద్వా, యూటీఎఫ్ ఆధ్వర్యంలో సదస్సు

నవతెలంగాణ-మిర్యాలగూడ

సమస్యల సాధన కోసం మహిళలు బలమైన పోరాటాలు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోపబోయిన నాగమణి, ఐద్వా సీనియర్ నాయకురాలు గాదె పద్మ కోరారు. ఐద్వా, యూటీఎఫ్ ఆధ్వర్యంలో బాలికల హాస్టల్ లో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సాధికారత సమానత్వం పై సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు అన్ని రంగాలలో సమానత్వం కల్పించాలని కోరారు. మహిళపై జరిగే దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని సూచించారు. మహిళా సమస్యల సాధన దిశగా చేసిన పోరాటాలు, ఉద్యమాలు జరిగిన పరిణామాలు గుర్తు చేశారు. సమానత్వ సాధనను వేగవంతం చేసే దిశగా, ప్రభుత్వాలు కార్యాచరణ చేస్తామని, చేసేదిశగా, ఉద్యమించాలని కోరారు. అనంతరం మహిళలను సన్మానించారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షురాలు కరిమునిస్సా, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదురీ గోవర్దనా, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వేదశ్రీ, హాస్టల్ వార్డెన్ సంధ్యారాణి సిబ్బంది సకినా బీ తదితరులు పాల్గొన్నారు

నూతన మార్కెట్ చైర్మెన్‌కు శుభాకాంక్షలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మార్కెట్ కమిటీకి చైర్మెన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎల్సోజు చామంతి నరేష్‌లను వ్యవసాయ మార్కెట్ కమిషన్ దారులు, ఫార్ బాయిల్డ్ రైస్ మిల్లర్స్ యజమానులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ మాట్లాడుతూ వారికి శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ వ్యాపారస్తులు వారి దృష్టికి తీసుకొచ్చిన పలు సమస్యలను సావధానంగా విని త్వరలోనే శాసనసభ్యులు మందుల సామేలు సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

తెలుగు శాఖకు కేఎల్ రెడ్డి కుటుంబ సభ్యుల 10 లక్షల విరాళం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో ఉత్తమ ప్రతిభ కనపరిచే విద్యార్థులకు ప్రతి ఏటా బంగారు పతకానికి , స్మారక ఉపన్యాసానికి బహుమతులు ప్రదానం చేసేందుకు గాను కేఎల్ రెడ్డి కుటుంబ సభ్యులు విశ్రాంత ఆచార్యులు ఇంద్రసేనారెడ్డి, ఎం.ఇంద్రా రెడ్డి, కే సత్యనారాయణరెడ్డి, కే లింగారెడ్డి, కే విజేయందర్ రెడ్డి బుధవారం ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ కు పది లక్షలు విరాళం అందజేశారు.. ఈ విరాళాలను ఫిక్స్ డిపాజిట్ చేసి ప్రతి సంవత్సరం డిపాజిట్ ద్వారా సమాకూరే వడ్డీ తో బంగారు పతకం కోసం స్మారక ఉపన్యాసం కోసం వెచ్చిస్తారు. ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య నరేందర్ రెడ్డి, ఆచార్య అంజిరెడ్డి, ఆచార్య ఆకుల రవి, డా ఉపేందర్ రెడ్డి, డా మారం వెంకట రమణారెడ్డి, డా హరీష్ కుమార్‌లు పాల్గొన్నారు.

నాంపల్లి ఎంపీడీవోగా రామకృష్ణ శర్మ



నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా శ్రీపల్లివెంకట రామకృష్ణ శర్మ బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో కూడా నాంపల్లి మండలంలో ఎంపీడీవోగా చేశారు. ఆ సమయంలో జరిగిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా ఆయన పని తీరుకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డును పొందారు. ప్రస్తుతం ఆయన ములుగు జిల్లా నుండి బదిలీపై నాంపల్లి మండలానికి వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన మేరి స్వర్ణకుమారి సిద్దిపేట జిల్లాకు బదిలీపై వెళ్లారు.

ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలిచింది : కేవీపీఎస్

నవతెలంగాణ-నకిరేకల్

పెరుమాళ్ళ ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలిచిందని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వంటేపాక కృష్ణ పేర్కొన్నారు. బుధవారం స్థానిక నర్ర రాఘవరెడ్డి భవనంలో ఆ సంఘం సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణయ్ హత్య కేసులో నల్లగొండ జిల్లా కోర్టు ఒకరికి ఉరిశిక్ష, మరో ఆరుగురికి జీవిత ఖైదు విధిస్తూ ఇచ్చిన తీర్పును కేవీపీఎస్ స్వాగతిస్తుందన్నారు. ఈ తీర్పు కుల దురహంకారులకు కనువిప్పు కలగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో "జిల్లా కమిటీ సభ్యులు వంగూరి వెంకన్న, వంటేపాక వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ నాయకులు పాల్వాయి నరసింహ, బిక్షం, నాగార్జున, విజయేందర్, సైదులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతి

నవతెలంగాణ-నకిరేకల్



మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 8 నెలల గుడ్ల బిల్లు, మూడు నెలల బకాయి వేతనాలను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఒంటెపాక వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ ఎమ్మెల్యే పీఏకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు ఇచ్చే మెనూ చార్జీలను పెంచాలన్నారు. ప్రతి స్కూలుకు గ్యాస్ సిలిండర్ ఇవ్వాలన్నారు. అవసరమైన గ్యాస్‌ను సరఫరా చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన నిర్వహణను అక్షయపాత్ర లాంటి స్వచ్ఛంద సంస్థలకు అప్పగించవద్దన్నారు. మధ్యాహ్న కార్మికులకు ప్రమాద బీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఆదిమల్ల సుధీర్, మధ్యాహ్న భోజన కార్మికులు ముత్తమ్మ వసంత, సైదమ్మ సంపూర్ణ, లత, భాగ్యమ్మ జానమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులు కలలను సహకారం చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దవూర

విద్యార్థులుకన్న కలలను సహకారం చేసుకోవాలని మండల విద్యాధికారి తరి రాములు అన్నారు. బుధవారం మండల పరిధిలోని తుంగతుర్తి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒక్కరోజు పాఠశాల పాలనలో విద్యార్థులు నిర్వహించిన పాత్రలతో పలువురిని ఆహ్లాద పరిచాయి అన్నారు. పాలన అధికారులు ఎదుర్కొనే సమస్యలను తెలుసుకున్నా రన్నారు. డీఈవోగా బెన్సీ, ఎంఈఓగా మీనాక్షి, హెచ్ఎంగా సన్నీ, కొంతమంది ఉపాధ్యాయులుగా విధులను నిర్వహించడంపై సంతోషం వ్యక్తం చేశారు. అనంతరంపాత్రలు నిర్వహించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి ,ఉపాధ్యాయులు రమావత్ కృష్ణ ,సి ఆర్ పి ఎస్ వెంకటయ్య, స్కావెంజర్ సైదమ్మ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బాల్యమిత్రుల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణానికి చెందిన బొప్పని లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. 1986-87 విద్యా సంవత్సరంలో పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన లింగయ్య ఆనాటి బాల్యమిత్రులు ఆ కుటుంబానికి అసరాగా అసోసియేషన్ నుండి సేకరించిన సుమారు రూ. 58 వేలు బుధవారం లింగయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేట్ సభ్యులు రావిరాల అశోక్ , సూదిని శ్రీనివాస్ రెడ్డి, కాటమయ్య , దండ అశోక్ రెడ్డి, లింగాల వెంకటేశ్వర్లు, కందాల వెంకటరెడ్డి, యాతాకుల కిరణ, తిరుమలేష్, నిర్మల, నరసింహ, ఎం. శ్రీనివాస్, యాదగిరి పాల్గొన్నారు.

మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం

మండలంలోని తాటికల్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన జిల్లా వెంకన్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా పట్టణంలోని 17వ వార్డుకు చెందిన రిటైర్డ్ టీచర్ తండు బుచ్చి రాములు గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు..

ముగ్గురు దొంగల అరెస్టు

- 20.5 తులాల బంగారం స్వాధీనం
- విలేకరుల సమావేశంలో ఏఎస్పీ మౌనిక



నవతెలంగాణ-దేవరకొండ

నల్లగొండ జిల్లా దేవరకొండ పట్టణం తాటి కోల్ ఎక్స్ రోడ్ మీనాక్షి ప్లాజా అపార్ట్‌మెంట్‌లో లో గత నెల 19వ తేదీన దొంగతనానికి పాల్పడిన ముగ్గురు దొంగలను అరెస్టు చేసినట్టు దేవరకొండ ఏఎస్పీ పి. మౌనిక తెలిపారు. వారి వద్ద నుండి20.5 తులాల బంగారం, ఒక ఇనప రాడు స్వాధీనం చేసుకున్నట్లు ఆమె తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. గత నెల 19వ తేదీన మీనాక్షి ప్లాజా అపార్ట్‌మెంట్ 304 ఫ్లాట్ కు చెందిన శీలవాస్ ఇంటిలో పట్టపగలు తాళాలు పగులగొట్టి ఇరవై తులాల బంగారు ఆభరణాలు ,రూ.10 వేల నగదు ఎత్తుకెళ్లారు. సంఘటనపై కేసు నమోదు చేసి విచారించగా దొంగలు పట్టుబడ్డారు. హైదరాబాదు, టోల్ చౌకు సట్టా కాలనీ చెందిన షేక్ అబ్దుల్ జాఫర్ అలియాస్ అహమ్మద్, సఫీయుద్దీన్, హైదరాబాద్, టోల్ చౌక్, మహమ్మద్ లైన్ కాలనీకి చెందిన మహమ్మద్ మోసిన్, ఓల్డ్ సిటీ, తీగల కుంటకు చెందిన షేక్ మహమ్మద్ ఫసిలుజనవరి నెలలో యాక్టివ్ స్కూటీ వాహనంపై కర్నూలు, ఫిబ్రవరి నెలలో విశాఖపట్నం, దేవరకొండకు వచ్చి అపార్ట్‌మెంట్లలో తాళాలు వేసిన ఇంటి గుర్తించి ఇనుప రాడ్డు సహాయంతో తాళాలు పగలగొట్టి ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడి సుమారు 30 తులాల బంగారం ఆభరణాలను ఎత్తుకెళ్లారు. మరోసారి దేవరకొండలో దొంగతనం చేసేందుకు వచ్చిన జాఫర్, మోసిన్ లను స్థానిక ఆర్టీసీ బస్టాండ్లో అనుమానస్పదంగా తిరుగుతున్న వారిని గుర్తించి పోలీసులు పట్టుకొని విచారించారు. వీరి వద్ద నుండి కర్నూల్లో దోచుకున్న ఐదు తులాల బంగారం ఆభరణాలను కరిగించిన ముద్ద, విశాఖపట్నంలో దొంగిలించిన తులం నర ఆభరణాలు ముద్ద, దేవరకొండలో దొంగిలించిన 14 తులాల ఆభరణాల బంగారం ముద్దను స్వాధీనం చేసుకున్నారు. షేక్ మొహమ్మద్ జాఫర్‌పై హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ లో 70కి పైగా దొంగతనం కేసులు ఉన్నాయి. ముగ్గురు నిందితులను రిమాండ్ కు తరలించారు. దొంగతనం కేసును ఛేదించిన సీఐ ఎం. నరసింహులు, ఎస్సైలు నారాయణరెడ్డి, అజ్మీర్ రమేష్, రువ్వ కోటేష్, కానిస్టేబుల్ హే ము నాయక్, పోలే తిరుపతి, ఎస్ క చాంద్ పాషా, కే. సతీష్, అంజి ,ఎస్.కె ఇమ్రాన్, హోంగార్డు సోమ్లా, సింహాద్రి లకు రివార్డులు ప్రతిపాదించి, వారికి ఏఎస్పీ మౌనిక అభినందనలు తెలిపారు.

మేటి విశ్వవిద్యాలయంగా ఎంజీయూ ప్రతిపాదనలు

- పరిశీలించిన ఇన్‌స్పెక్షన్ కమిటీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయ అభివృద్ధికై నివేదించిన వివిధ ప్రతిపాదనలకు స్పందనగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో ఆచార్య విద్యాధర రెడ్డి , ఆచార్య బాలకృష్ణ, ఆచార్య మృణాళిని, ఆచార్య శోభారాణిల పరిశీలన బృందం యూనివర్సిటీని సందర్శించి ప్రతిపాదనలను సదుపాయాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. సమావేశ మందిరంలో మొదట ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ విశ్వవిద్యాలయ స్థితిగతులు, ప్రభుత్వానికి నివేదించిన అభివృద్ధి ప్రతిపాదనలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.



రాబోవు విద్యాసంవత్సరం నుండి, ఎల్ ఎల్ బి , ఎల్ ఎల్ ఎం, బీఈడీ, ఎంఈడి, బిపి ఈడి, ఎంపిఈడి, ఎం ఏ గవర్నన్స్ అండ్ పబ్లిక్ పాలసీ, ఎం ఏ డెవలప్మెంటల్ స్టడీస్, బీఫార్మసీ కోర్సులను ప్రవేశపెట్టనున్నట్లు అందుకు తగిన అధ్యాపక పోస్టులు ,కళాశాల భవనాలకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి అందించినట్టు తెలిపారు. నల్లగొండ జిల్లా నిరుద్యోగ యువతకు సహాయకారిగా నైపుణ్యాభివృద్ధి కొరకు సంస్థ ఏర్పాటుకు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ బడ్జెట్ కోర్సులుగా మార్చుటకు ప్రతిపాదనలు అందించినట్టు వివరించారు. మొత్తం భవనాల నిర్మాణము అధ్యాపక నియామకాలకై ప్రభుత్వానికి నివేదించినట్లు, వివిధ భవనాల నిర్మాణానికి మొత్తం 309. 65 కోట్ల రూపాయల ప్రతిపాదనలు అందించినట్లు తెలిపారు. విశ్వవిద్యాలయ ప్రతిపాదనలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఇన్స్పెక్షన్ కమిటీ ఆచార్య విద్యాధర రెడ్డి నేతృత్వంలో విశ్వవిద్యాలయాన్ని సందర్శించి వారి ప్రతిపాదనలను కూలంకషంగా పరిశీలించి, అందుబాటులో ఉన్న సదుపాయాలను ప్రత్యక్షంగా పరిశీలించి నివేదికను రూపొందించారు. ఇన్స్పెక్షన్ కమిటీ పానగల్ క్యాంపస్, ఇంజనీరింగ్ కళాశాల, ఆర్ట్స్ కళాశాల, సైన్స్ కళాశాల , స్పోర్ట్స్ కాంప్లెక్స్ లను ప్రత్యక్షంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోప్యంగా రూపొందించిన ఈ నివేదికను ఈ ఇన్స్పెక్షన్ కమిటీ ప్రభుత్వానికి, ఉన్నత విద్యా మండలికి సమర్పించనున్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, ఓ ఎస్ డి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి, ఐక్యు సి డైరెక్టర్ డా. దోమల రమేష్, ఆడిట్ సెల్ డైరెక్టర్ డా. వై ప్రశాంతి కళాశాలల ప్రిన్సిపాల్ లు సుధారాణి, డా కే. ప్రేమ్ సాగర్, అరుణ ప్రియ, డా శ్రీదేవి, ఆచార్య రేఖ, హరీష్ కుమార్, సిఓఈ డా. ఉపేందర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్

నవతెలంగాణ -పెద్దవూర

పెద్దవూర మండలం తిరుమలనాథ గుడి చైర్మన్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి - పద్మ, కట్టా బ్రహ్మానంద రెడ్డి -మనీష, కల్లూరి నారాయణ రెడ్డి ఆహ్వానం మేరకు హైదరాబాద్ లోని సత్య గౌరి ఫంక్షన్ హాల్,గాజుల రామారాం,బాలాజీ లే అవుట్ నందు బుధవారం నూతన వధూ వరులైన కరుణాకర్ రెడ్డి-అక్షిత రెడ్డి లను బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అనుముల మండలం అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, కల్లూరి జానకి రామిరెడ్డి, మందా నాగిరెడ్డి, కట్టా హ్మానందరెడ్డి పాల్గొన్నారు.



కే.వీ సత్యనారాయణ సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-హాలియా

మాజీ ఏపీపీఎస్సీ సభ్యులు, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి రాజకీయ గురువు కె.వి సత్యనారాయణ సేవలు ఉమ్మడి రాష్ట్రానికి, ఈప్రాంతానికి చిరస్మరణీయమని హాలియా ఎస్.ఐ. సతీష్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి కాక నారాయణగౌడ్ అన్నారు. బుధవారం కె.వి. సత్యనారాయణ 5వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజకీయాల్లో ఆపరచాణక్యుడుగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలో రాష్ట్ర కార్యదర్శిగా పని చేసి ఎన్టీఆర్కు సలహాలు అందిస్తూ పాలనలో అనేక సంస్కరణలు చేసిన మహనీయుడని వారి సేవలను కా నియాడారు. నివాళులర్పించిన వారిలో నాయకులు మిట్టపల్లి వాసులు, మాజీ కౌన్సిలర్లు పిల్లి ఆంజనేయులు, ప్రసాద్నాయక్, అన్నె పాక శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, కుటుంబ సభ్యులు చెరుకూరి సుబ్రమణ్యం, చెరుకూరి కిరణ్ కుమార్, రామాలయ అధ్యక్షులు' మేడేపల్లి మోహన్‌రావు, చెన్నయ్య, అశోక్ కుమార్, శ్రీనివాస్, కోటపెటి మధు. శ్రీనుబాబు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మైబెల్లి, నగేష్, మధు. సుదాకర్రెడ్డి, ఆంజనేయులు, సురేందర్, కొండల్, జగన్, దుర్గారావు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు తుమ్మలపల్లి రామలింగేశ్వర స్వామి తలంబ్రాలు

నవతెలంగాణ-చండూరు

మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలోని శ్రీరామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభ మయ్యాయి. నేడు గురువారం తెల్లవారుజామున స్వామివారి కల్యాణం. 15న విమానరథోత్సవం, 16న అగ్నిగుండాలు నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్‌గుండ్లపల్లి రమ్య పుల్లారెడ్డి, ఆలయ కార్యనిర్వహణ అధికారి నాగిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 17వతేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పోలీస్ సిబ్బంది సహకారాలతో పది ఎకరాలలో పార్కింగ్ స్థలం ఏర్పాటు చేశామన్నారు.. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా పట్టు వస్త్రాలు సమర్పించి కల్యాణం జరిపించనున్నట్లు తెలిపారు. శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రసిద్ధి చెందిన ఆలయం కావడంతో అధిక మొత్తంలో భక్తులు వస్తుండంతో. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

నవతెలంగాణ

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలపాలనడం పట్ల ఖండన

- గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ధీరావత్ శ్రీనునాయక్

నవతెలంగాణ-దామరచర్ల



ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వాల్మీకి బోయలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నందున వీరిని ఎస్టీ జాబితాలో కలపాలని బీజేపీ వైఖరిలో భాగంగా మహబూబ్ నగర్ బీజేపీ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ పార్లమెంట్లో మాట్లాడటాన్ని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ధీరావత్ శ్రీను నాయక్ తీవ్రంగా ఖండించారు.దామరచర్ల బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీజేపీ తన రాజకీయ అవసరాల కోసం గతంలో ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబురావు ద్వారా గిరిజన తెగలు మధ్య విద్వేషాలు రెచ్చగొట్టిందని చెప్పారు. మళ్లీ ఇప్పుడు గిరిజన తెగలకు బీసీ కులాల్లోని వాల్మీకి బోయల మధ్య చిచ్చు పెట్టి రాజకీయంగా లబ్ది పొందాలనే ఉద్దేశంతోనే వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలపాలని బీజేపీ డిమాండ్ చేస్తున్నదని చెప్పారు. గిరిజన తెగల జాబితాలో కలపాలంటే ఆర్థిక వెనుకబాటు ఒక్కటే ప్రామాణికం కాదన్న విషయం డీకే అరుణకు తెలియదని కాదని అన్నారు. గిరిజన తెగల జాబితాలో ఒక కులాన్ని కలపాలంటే రాజ్యాంగ బద్ధంగా నియమించిన అనేక కమిషన్లు కొన్ని లక్షణాలను ప్రామాణికంగా తీసుకోవాలని చెప్పాయని గుర్తు చేశారు. దేశంలో పెరిగిన గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు పెంచకుండానే 2023లో దేశవ్యాప్తంగా 15 కులాలను ఎస్టీ జాబితాలో కలిపి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. అటువంటి కుట్రలో భాగంగానే తిరిగి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బీసీ జాబితాలో ఉన్న వాల్మీకి బోయలను బలవంతంగా ఎస్టీ జాబితాలో కలిపేందుకు బీజేపీ కుట్రపూరితంగానే ప్రశ్నిస్తున్నది. దీనికి వ్యతిరేకంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న గిరిజన తెగల ప్రజలు,గిరిజన సంఘాలు, గిరిజన మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకించాలని , బీజేపీ ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు.

నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ-దేవరకొండ



అర్హులైన నిరుపేదలందరికీ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని సంతోషిమాత కాలనీలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాపోరులో భాగంగా మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని సర్వేలు నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో నిరుపేదలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక వీధుల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు సక్రమంగా లేవన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు బిజిలి లింగయ్య, ఓ. యాదగిరి, పాత్ర బోయిన జ్యోతి, ఎండి రహిం, బూడిగ వెంకటేష్, ఎండి ఇక్బాల్, కామేపల్లి వెంకటయ్య, మైనం నరసింహ, కోన్ రెడ్డి రమేష్, కోన్ రెడ్డి అంజయ్య, రాములు, కున రెడ్డి మంగమ్మ, కూన్ రెడ్డి కోన్ రెడ్డి, పూజ, ముత్తమ్మ, నల్ల ముత్యాల, ఆకులపల్లి సైదులు, భాష పాక కావేరి ,తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల రక్షణకు సమగ్ర చట్టాన్ని రూపొందించాలి

- బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపెల్లి సత్యనారాయణ

నవతెలంగాణ-తుంగతుర్తి



న్యాయవాదులపై జరిగే దాడులను అరికట్టేందుకు న్యాయవాదుల రక్షణ కోసం సమగ్ర చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపెల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ముఖ్యుల సమావేశం బానోతు ప్రతాప్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో న్యాయవాదులపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని సమగ్రంగా రూపొందించి అమలుపరచాలన్నారు. జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ పెంచాలని కోరారు. సూర్యాపేట జిల్లా ఐఏఎల్ అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని కోర్టులకు త్వరితగతిన సొంత భవనాలు,స్టాఫ్ తో పాటు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొగిటి మురళి, జాయింట్ సెక్రెటరీ బానోతు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం 5 గంటల సమయంలో పెట్రోలింగ్ డ్యూటీ చేస్తున్న స్టేషన్ సిబ్బందికి వెలుగుపల్లికి చెందిన రెండు ట్రాక్టర్లు ఎలాంటి అనుమతి పేపర్లు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తూ పట్టుబడినట్లు తెలిపారు. ట్రాలీలో ఇసుక నింపబడి ఉన్న ట్రాక్టర్ను పోలీస్ స్టేషన్‌కు తరలించి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా అక్రమంగా ఇసుకను తరలించినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా మిర్యాలగూడ ?

- ప్రభుత్వానికి ప్రతిపాదన
- మున్సిపాలిటీలో విలీనం కానున్న గ్రామాలు
- పెరగనున్న మున్సిపాలిటీ వార్డులు
- మారనున్న వార్డుల సరిహద్దులు



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ గ్రేడ్ ఒన్ మున్సిపాలిటీ నుండి స్పెషల్ గ్రేడ్ మారనునట్లు విశ్వసీయ సమాచారం. 1983లో మిర్యాలగూడ మేజర్ గ్రామపంచాయతి గా ఉన్న మిర్యాలగూడ ఆ తర్వాత సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీగా మారింది. అనంతరం 2005లో గ్రేడ్ ఒన్ గా పదోన్నతి పొందింది. అప్పటి జనాభా 1,05,000 ఉండగా ప్రస్తుతం పట్టణ జనాభా 1,30 లక్షలకు చేరింది. పట్టణ విస్తీర్ణం 17 చదరపు కిలో మీటర్లుండే నేడు 28 చదరపు కిలోమీటర్లకు విస్తరించింది. జనాభా, విస్తీర్ణంకు అనుగుణంగా స్థాయి పెంచాల్సి ఉండగా, గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా అది కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం మున్సిపాలిటీలో 1,50, లక్షల పైగా జనాభా ఉండడంతో స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపారు. 1,50 లక్షల నుంచి 2లక్షలు జనాభా ఉంటే స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా చేసే అవకాశం ఉంది. అందుకు గాను పట్టణానికి గతంలో శివారు గ్రామాలైన నందిపాడు, గణేష్ నగర్ ను పట్టణ పరిధిలోకి తీసుకున్నారు. వార్డులు 36 నుండి 48కు పెంచారు.. మళ్లీ పట్టణం మరింత విస్తరిస్తున్నడంతో దానికి అనుగుణంగా మిర్యాలగూడ మండలంలోని గూడూరు, అవంతిపురం, యాద్గారుపల్లి, వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం, అన్నపురెడ్డిగూడెం గ్రామపంచాయతీలను మిర్యాలగూడ మున్సిపాలిటీలో విలీనం చేసే ప్రతిపాదన చేసినట్లు సమాచారం. దీంతో జనాభా రెండు లక్షల వరకు చేరుకునే అవకాశం ఉన్నది, పట్టణ విస్తీర్ణం 40 చదరపు కిలోమీటర్ల వరకు పెరిగే అవకాశం ఉంది. అదే విధంగా ఐదు గ్రామాలు విలీనమైతే వార్డులు 48 నుండి 54కు పెరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా వార్డుల సరిహద్దులు కూడా మారనున్నాయి. వచ్చే మున్సిపల్ ఎన్నికలు స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ లోనే జరగనునట్లు సమచారం.

పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు బడ్జెట్లో నిధులు కేటాయించాలి



నవతెలంగాణ-క్లాక్‌టవర్

పట్టణాల్లో భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు కోసం బడ్జెట్లో నిధులు కేటాయించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని 17వ వార్డు ఆర్జాలబావి అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ దగ్గర బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరుతూ ముఖ్యమంత్రి లేఖపై పట్టణ పేదలతో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ చట్టం ప్రవేశపెట్టి 20 రోజులు పని వెళ్లిన భూమిలేని పేద వారికి సంవత్సరానికి 12,000 వేయడం జరుగుతుందని అన్నారు. 2013 కు పూర్వం నల్గొండ పట్టణంలో ఏడు గ్రామపంచాయతీలు విలీనం చేశారని దాని ద్వారా ఉపాధి హామీ పని కోల్పోవడం జరిగిందని ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పట్టణాల్లో విలీనం చేసిన గ్రామాలు , వ్యవసాయ ఆధారిత శివారు ప్రాంతాలలో నివాసముంటున్న భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయడానికి 2025-26 బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పేదల సంఘం నాయకులు సుకన్య, దేవకి, పార్వతమ్మ, సైదమ్మ, ఝాన్సీ రాణి, రత్నమ్మ ,లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.



అరెస్టులతో ఆకలి కేకలను ఆపలేరు

- ఆదిమల్ల సుధీర్

నవతెలంగాణ-కేతపల్లి

అక్రమ అరెస్టులతో కార్మికుల ఆకలి కేకలను ఆపలేరని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఆదిమల్ల సుధీర్ అన్నారు. బుధవారం కేతేపల్లి మండలంలో సీఐటీయూ మండల కన్వీనర్ ఆదిమల్ల సుధీర్‌ను, గ్రామ పంచాయతీ కార్మిక మండల నాయకులను అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌లో నిర్బంధించారు. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ ఇది ప్రభుత్వాల నిరంకుశ పాలనకు పరాకాష్ట అన్నారు. అరకొర వేతనాలతో నిత్యం పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. కడుపునిండా తినడానికి తిండికి సరిపడా వేతనం లేకుండా చాలి చాలని వేతనాలతో కడుపు మడ్చుతూ కార్మికుల ఆకలి కేకలకు ఆర్తనాదాలు కారణమైన ప్రభుత్వాలు కార్మికుల కడుపు నింపుకోవడం కోసం వారి హక్కులు సాధించుకోవడం కోసం చేసే పోరాటాన్ని చేయకుండా పోలీసుల ద్వారా నిలవరించి అరెస్టు చేయించడం సరైన పని కాదని నిర్బంధాలతో పోరాటాలను అణిచివేలేరని, రెట్టింపు ఉత్సాహంతో కార్మికులు వారి హక్కుల సాధన కోసం మరిన్ని ఉద్యమాలకు సిద్ధపడతారని అన్నారు. ప్రభుత్వాలు కాలయాపన చేయకుండా కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు గండమల్ల ఆశీర్వాదం వెంకన్న జ్యోతి వెంకటయ్యలు పాల్గొన్నారు.

తమ్మర అభివృద్ధికి సహకరించండి

- మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతిని కలిసిన తమ్మర నాయకులు

నవతెలంగాణ-కోదాడటౌన్



కోదాడ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న తమ్మరలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి సహకరించాలని తమ్మర అఖిలపక్ష నాయకులు బుధవారం హైదరాబాదులో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రధానంగా నెలకొన్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. తమ్మర పిఏసిఎస్ ను కోదాడలో కలపడం వలన రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కోదాడ నుంచి తొలగించి తమ్మరలో కొనసాగే విధంగా చూడాలన్నారు. రెండవ భద్రాద్రిగా పేరుందిన తమ్మర రామాలయం కళ్యాణమండపం నిర్మించి, కోనేరును పునరుద్ధరించాలన్నారు. డ్రైనేజీలు,సిసి రోడ్లు పూర్తిస్థాయిలో నిర్మించాలని కోరారు. అనంతరం సీతారామచంద్ర స్వామి జ్ఞాపికను బహుకరించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సామినేని నరేష్, బొల్లు ప్రసాద్, కనగల రాధాకృష్ణ, కనగల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని నేరల్లపల్లి గ్రామానికి చెందిన పల్లె రామస్వామి అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సయ్యద్ గఫార్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బచ్చనబోయిన రమేష్, మదా రమేష్, గునేబోయిన యాదయ్య, మల్లయ్య, రాములు, బచ్చనబోయిన కొండల్, వంగూరి సైదులు, ఉడుత పర్వతాలు, చాపల వెంకటయ్య, ఎడ్ల వెంకన్న, శ్రీరాములు,మేకల రాజు, కర్నాటి అంజి, చందుపాషా, సైద్ సేన్, హస్సేన్



,తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 3వరోజు కొనసాగిన రిలే నిరాహార దీక్ష

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించే అంతవరకు ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్స్ ఫలితాలను నిలుపుదల చేయాలని. రాష్ట్రస్థాయి రిలే నిరాహార దీక్షలు కార్యాచరణ పిలుపునివ్వడంతో ఈరోజు ఎమ్మార్పీఎస్ హుజూర్ నగర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 3 రోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చింతిరాల నాగయ్య. మాజీ జెడ్పీటీసీ గల్ల వెంకటేశ్వర్లు. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మీసాల శరత్ బాబు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మంద వెంకటేశ్వర్లు రెడపంగు వెంకటేశ్వర్లు ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు గుండుపంగ బాబు ప్రధాన కార్యదర్శి మంద నాగరాజు, కోశాధికారి సోమపంగు రవీంద్ర, పల్లె క్రాంతి, రెడపంగు రాజేష్, మెరిగ గురవయ్య, మేరిగ సాయి ఉన్నారు.

కమ్యూనిస్టు పార్టీ గొప్ప వ్యక్తిని కోల్పోయింది

నవతెలంగాణ-చిలుకూరు

కమ్యూనిస్టు పార్టీ గొప్ప వ్యక్తిని కోల్పోయిందని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండలంలోని జెర్రిపోతల గూడెం గ్రామంలో సీపీఐ నాయకులు రణబోతు అంజిరెడ్డి సంతాప సభలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా గ్రామంలో మండలంలో అనేక పోరాటాలు నిర్వహించి కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ పార్టీని ముందుకు తీసుకు పోవడంలో మొదటి వ్యక్తిగా రణబోతు అంజిరెడ్డి పార్టీ కోసం నిరంతరం శ్రమించారన్నారు అటువంటి వ్యక్తి లేకపోవడం పార్టీకి కార్యకర్తలకు తీరని లోటు అన్నారు కమ్యూనిస్టు పార్టీ గొప్ప వ్యక్తిని కోల్పోయింది అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు నంద్యాల రామ్ రెడ్డి రెమిడీయాల రాజు వెంకటయ్య దొడ్డ వెంకటయ్య ఎస్కే సాహెబలి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం మరువలేనిది

నవతెలంగాణ-కోదాడటౌన్

మండల పరిధిలోని ముకుందాపురంలో ఇందిరా అనాథాశ్రమం, వృధాశ్రమంలో బుధవారం కూరపాటి పూర్ణకుమారి మొదటి వర్ధంతి సందర్భంగా వారి భర్త కూరపాటి రంగారావు గారు(వారి కుమారులు రోహిత్ సాయికృష్ణ, గౌతమ్ కుమార్‌లు) (తక్‌దీర్ టీస్టాల్),ఆశ్రమములో కూరగాయలు, నిత్యావసరాలు నిల్వచేసుకోవడానికి 25000 రూపాయలు విలువ చేసే ఒక ఫ్రిడ్జ్ ను సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్లు ద్వారా అందజేయడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్లు , కోదాడ మాజీ వైస్ ఎంపీపీ ఓరుగంటి పాండు-విజయలక్ష్మి, నడిగూడెం ఆర్యవైశ్య సంగం అధ్యక్షులు నూనె నాగన్న, కోదాడ వాసవి క్లబ్ సెక్రటరీ పత్తి నరేందర్, ఆశ్రమ నిర్వాహకులు జ్యోతి పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని తాల్లాసింగారం ఆవాస ప్రాంతమైన కొత్తగూడెం మండల ప్రజా పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఘనంగా సుపరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థులు వివిధ ఉన్నత అధికారుల పాత్రలు పోషించి పలువురుని అల్లరింపజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు డి మహేష్ అంగన్వాడి టీచర్ విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2లో 512 ర్యాంకుతో మెరిసిన గిరిజన తేజం

నవతెలంగాణ-నేరేడుచర్ల

గ్రూప్-2లో 512 ర్యాంకుతో మెరిసిన గిరిజన తేజం మాలోతు తేజ. మండలంలోని బూరుగుల తండా గ్రామానికి చెందిన తేజ శుక్రవారం ప్రకటించిన గ్రూప్-2 ఫలితాలలో ఓవరాల్‌గా 512 ర్యాంకు సాధించారు. ఎస్టీ కేటగిరిలో 20 ర్యాంకులో ఉన్నారు. ప్రస్తుతం తేజ ఎస్ఎస్‌పి సిజిఎల్ ఉద్యోగం చేస్తున్నారు. గతంలో రైల్వేలో రెండు ఉద్యోగాలు సాధించారు. గ్రూప్2లో ర్యాంకు సాధించడం పట్ల తండ్రి రామ్లా నాయక్ మరియు గ్రామ ప్రజలు మాజీ సర్పంచ్ రోజా నాగు నాయక్, కోటి నాయక్ గ్రామ పెద్దలు, తోటి స్నేహితులు హర్ష వ్యక్తం చేశారు.

స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-అర్వపల్లి

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కోమటిపల్లి యందు బుధవారం స్వపరిపాలన దినోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వివిధ వేషధారణ గావించి పాఠాలు బోధించి అలరించారు. ప్రధానోపాధ్యాయులుగా నున్న. నితీష్, ఆపీసీ చైర్మన్ గాటి. దివ్యశ్రీ, ఎ మ్మెల్యేగా వల్లపు. వివేక్, కలెక్టర్‌గా టి. రిషి, సర్పంచ్‌గా టి. ప్రణయ్, ఎం ఇ ఓగా యన్. విష్ణుతేజ ఉపాధ్యాయులుగా నవ్య లాజర్, అఖిల్ శౌర్య, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. సైదులు, ఉపాధ్యాయురాలు ఆర్. సృజన, అంగన్వాడీ టీచర్ టి. శివరంజని, పద్మ, యశోధ, తదితరులు పాల్గొన్నారు

తిరుమలగిరి క్లస్టర్ ఏఈవోగా మానస

నవతెలంగాణ-చివ్వెంల



మండలంలోని తిరుమలగిరి క్లస్టర్ రైతు వేదిక వ్యవసాయ విస్తరణ అధికారిణిగా డి.మానస బాధ్యతలు స్వీకరించారు. మానస గతంలో ఖమ్మం జిల్లాలోని పాలేరు క్లస్టర్ కుసుమంచి మండలంలో పనిచేసి బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన సహస్ నల్లగొండ జిల్లాలోని మర్రిగూడ మండల వ్యవసాయ అధికారిగా పదోన్నతిపై వెళ్లారు.

మహిళల హక్కుల కోసం ఐద్వా అలుపెరుగని పోరాటం

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి

నవ తెలంగాణ-సూర్యాపేట



మహిళల హక్కుల కై నిరంతరం పోరాటాలు చేసేది ఐద్వా మాత్రమేనని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి అన్నారు. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బుధవారం రాత్రి స్థానిక 23వ వార్డులో సంఘం జెండాను ఆమె ఆవిష్కరించి మాట్లాడుతూ అఖిలభారత ప్రజాతంత్రమహిళా సంఘం 1981 మార్చి 10, 11, 12 తేదీల్లో అప్పటి మద్రాసు నగరం ఇప్పటి చెన్నై నగరంలో ఏర్పడిందన్నారు. అంతకు ముందు అనేక రాష్ట్రాల్లో వివిధ పేర్లతో సంఘం పనిచేస్తూ వచ్చిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం గా, పశ్చిమ బెంగాల్లో పశ్చిమబంగా గణతంత్ర మహిళా సమితిగా మహారాష్ట్రలో కామ్ గారు మహిళ సమితిగా అలా కేరళ ,తమిళనాడు పంజాబ్ అంటే అనేక రాష్ట్రాల్లో మహిళా సంఘం ఏర్పడి పనిచేస్తూ వచ్చిన సంగం 1981లో జరిగిన మొదటి మహాసభతో అఖిలభారతస్థాయి రూపం తీసుకుని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం గా ఏర్పడిందని వివరించారు. ఐద్వా దేశవ్యాప్తంగా పట్టణాల్లోనూ గ్రామాల్లోని మహిళలను సమీకరించి మహిళల సమస్యల కోసం బలమైన మహిళా ఉద్యమాన్ని నిర్మించడం జరిగిందన్నారు. సమాజంలో అన్ని రకాల అణచివేతలను తొలగించడం కోసం మహిళా సంఘం పనిచేస్తుందని పేర్కొన్నారు. స్త్రీ, పురుషులకు సమానంగా అనేక హక్కులు సాధించింది మహిళా సంఘం అన్నారు. స్త్రీ లకు చట్టరీత్యా హక్కులున్నా స్త్రీలకు అందుబాటులో లేవన్నారు. అత్యాచారాలు, కుటుంబంలో హింస, బహుభార్యత్వం,బాల్య వివాహాలు ,అధిక ధరలు ఇలా స్త్రీలను అనేక రకాల సమస్యలు ఉన్నాయని వాటికి వ్యతిరేకంగా ఐద్వా నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు పిట్టల రాణి, శశిరేఖ, సైదమ్మ, నీరజ, శాలిని, ఆగమ్మ ఉష రాణి తదితరులు పాల్గొన్నారు



ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-కోదాడటౌన్

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్ట రూపం దాల్చే వరకు తెలంగాణలో గ్రూప్స్ నియమాకాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ కోదాడ నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన నిరసన దీక్ష కార్యక్రమాన్ని ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ, కొండపల్లి ఆంజనేయులు, మునగాల మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగలు ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు మాదిగ, కోదాడ మండల అధ్యక్షులు పిడమర్తి చిన్న వెంకటరావు మాదిగల ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, జిల్లా కార్యదర్శి కుక్కల కృష్ణ మాదిగ, జిల్లా నాయకులు బచ్చలకూరి వెంకన్న మాదిగ, నడిగూడెం మండల అధ్యక్షుడు మిట్టగనుపుల మోషయ్య మాదిగ, మునగాల మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, నడిగూడెం మండల అధ్యక్షులు మొలుగూరి సైదులు మాదిగ, మునగాల మండల ఉపాధ్యక్షులు గద్దల అశోక్ కుమార్ మాదిగ, అనంతగిరి మండల నాయకులు ఆకారపు కొండలు మాదిగ, కోదాడ మండల నాయకులు పోలంపల్లి దానవీర, చిమిర్యాల గ్రామ శాఖ అధ్యక్షులు సూర్యంమాదిగలు పాల్గొన్నారు.

సంతోషకర వాతావరణంలో హెూళి పండగ జరుపుకోవాలి

నవ తెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో ప్రజలు సంతోషకర వాతావరణంలో హెూళి పండగ జరుపుకోవాలని జిల్లా ఎస్పి శ్రీ.కె. నరసింహ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పండుగ ఉత్సవం జరుపుకునేవారు జాగ్రత్తలు పాటించాలని కోరారు. యువత ఆదర్శంగా ఉండాలని ప్రమాదాలకు దూరంగా ఉండాలని తెలిపారు.ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళ్ళవద్దని, సంప్రదాయ రంగులు ఉపయోగించడం ఆరోగ్యకరం అని ఎస్పి పేర్కొన్నారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్సవం జరుపుకోవాలని తెలిపారు. సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలన్నారు. యువత వాహనాలను విచ్చలవిడిగా వేగంగా నడపవద్దని పేర్కొన్నారు. నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని సూచించారు. ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లవద్దని కోరారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్పి విజ్ఞప్తి చేశారు. సీసీ కెమెరాల నిఘా ఉన్నదని వాహనాల తనిఖీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని ఎస్పి తెలిపారు.

వేసవిలో జాగ్రత్తలపై టాస్క్ ఫోర్స్ సమావేశం

నతెలంగాణ-అర్వపల్లి



మండలం కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు బుధవారం వడదెబ్బ గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై మండల స్థాయి అధికారుల టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ వేసవిలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు ఉదయం 11 గంటల లోపు సాయంత్రం 4 గంటల తరువాత పనికి వెళ్ళాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు ,చిన్న పిల్లలు 60 సంవత్సరాల పైబడిన వారు, దీర్ఘకాలిక వ్యాదులతో బాధబడుతున్న వారు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వడదెబ్బ లక్షణాలు చెమట పట్టక పోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణకు పుట్టడం,మగతగా ఉండడం, పిట్ రావడం, పాక్షికంగా అపస్మరక లోకి వెళ్ళడం జరుగుతుంది అని వివరించడం జరిగింది. తరుచుగా మంచినీళ్ల త్రాగడం, మజ్జిగ, నిమ్మ రసం, కొబ్బరి నీళ్లు, పల్ల రసాలు తీసుకోవాలి సూచించడం జరిగింది. అత్యవసర పరిస్థితుల్లో బయటికీ వెళితే, కాళ్ళకు చెప్పులు ధరించడం,టోపి,గొడుగు,తేలిక పాటి తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. రోడ్ల పై దొరికే పానీయాలు తీసుకోకూడదని కోరారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు,పోస్ట్ ఆఫీస్, ఫీల్డ్ అసిస్టెంట్లు, రేషన్ డీలర్, ఒరిస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు వైద్య సేవలు వినియోగించు కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ భూక్యా నగేష్ నాయక్,సబ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, సిహెచ్‌ఓ మాలోతు బిచ్చు నాయక్, డిప్యూటీ తహసీల్దార్ యాదగిరి,సూపర్ వైజర్ లలిత ఏపీవో ఉపేందర్ పాల్గొన్నారు.

సామాజిక న్యాయంతో ఎమ్మెల్సీల కేటాయింపు

నవ తెలంగాణ-సూర్యాపేట

సామాజిక న్యాయం పాటిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభ్యుల కోటాలో నలుగురు ఎమ్మెల్సీలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మిత్రపక్ష పార్టీ అయిన సిపిఐకి ఒక ఎమ్మెల్సీని కేటాయించడం హర్షణీయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ ప్రధానమంత్రి బీసీ కులానికి చెందిన వ్యక్తి అయ్యుండి కూడా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, బీఆర్ఎస్ పార్టీలు సామాజిక న్యాయం పాటించడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు కావస్తున్న సింహభాగం ఉన్న బీసీలకు న్యాయం జరగడం లేదన్నారు. ఏఐ సి సి అగ్రనేత రాహుల్ గాంధీ సాహసోపేత నిర్ణయం తీసుకొని ఏ రాష్ట్రంలో జరిగిన విధంగా తెలంగాణలో కులగణన చేపట్టడం చారిత్రాత్మకమన్నారు. బిఆర్ఎస్ పార్టీ సైతం ఎమ్మెల్సీని బీసీకి కేటాయించక తప్పలేదన్నారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీలకే ప్రాముఖ్యతను ఇచ్చారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని పాటిస్తూ అమలు చేస్తుందన్నారు. 2011లో జనగణన జరిగిందని, కేంద్ర ప్రభుత్వం 2021లో జనగణన చేపట్టాల్సి ఉండగా ఇంతవరకు జనగణ చేపట్ట లేదని విమర్శించారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేస్తుందని తెలిపారు. సామాజిక న్యాయాన్ని పాటిస్తూ దేశంలో కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి అధ్యక్షునిగా సామాజిక వర్గానికి చెందిన మల్లికార్జున్ ఖర్గేని, తెలంగాణ రాష్ట్రంలో టిపిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ని నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ సముచితమైన న్యాయం కల్పించిందన్నారు. బిఆర్ఎస్, బిజెపి, బీసీలకు సముచితమైన ప్రాధాన్యత కల్పించడంలో డైలమాలో ఉన్నాయన్నారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా, మాజీ కౌన్సిలర్లు షఫీ ఉల్లా, నిమ్మల వెంకన్న, జ్యోతి కరుణాకర్, యాట వెంకన్న, కర్ణాకర్, ధర్మా, తదితరులు పాల్గొన్నారు.